నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
గురువారం ఆగస్టు 29, 2024
www.navatelangana.com



సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిని కలిసిన మండల కార్యదర్శి

తక్కళ్లపల్లి శ్రీనివాసరావుకు ఘన సన్మానం..

నవతెలంగాణ- నెక్కొండ

వరంగల్ హరిత కాకతీయలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావును నెక్కొండ మండల సీపీఐ కార్యదర్శి కందిక చెన్నకేశవులు కలిశారు. రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీనివాసరావు కు శుభాకాంక్షలు తెలిపి ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కందిక చెన్నకేశవులు, గన్నారపు రమేష్‌లు మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు. విద్యార్థి దశలోనే ఉద్యమాల జెండాను భుజాలపై ఎత్తుకొని పొత్తిళ్లలో పిడికిలి బిగించి నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు శ్రమించే శ్రామికుడు, బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎర్రబావుటాను ఎగిరేసిన తక్కల్లపల్లి శ్రీనివాసరావు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా ఆనందకరమని, భవిష్యత్తులో పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపేందుకు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కార్మికులు, కర్షకుల పక్షాన కోరుకుంటున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు పనస ప్రసాద్ , జిల్లా రాష్ట్ర నాయకులు గూంపెళ్లి మునీశ్వరుడు, సంగీలేందర్, గుండె బద్రి మియాపురం గోవర్ధన చారి, జాన్ పాల్ విక్టోరియా, సుమలత తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను కోల్పోయిన బాధిత కుటుంబానికి కేటీఆర్ అండ

ప్రేమోన్మాది బాధిత కుటుంబానికి రూ.5లక్షల ఆర్థికసాయం

పిల్లల చదువులో బాధ్యత తమదేనంటూ పెద్ది భరోసా



నవతెలంగాణ -నర్సంపేట/చెన్నారావుపేట

వరంగల్ జిల్లాలోని చెన్నారావుపేట మండలం 16 చింతల తండా గ్రామంలో ప్రేమోన్మాది దాడిలో గాయపడిన గిరిజన కుటుంబానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రూ.5లక్షల చెక్కును అందజేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన హామీ మేరకు పంపించిన చెక్కును పెద్ది అందజేశారు. ప్రేమోన్మాది నాగరాజు చేసిన దాడిలో తల్లితండ్రులిద్దరూ శ్రీనివాస్-సుగుణలు చనిపోవటంతో ఆ కుటుంబంలోని ఇద్దరు పిల్లలు దీపిక, మదన్ లు అనాథలయ్యారు. దాడి ఘటనలో ఇద్దరు పిల్లలు కూడా తీవ్రంగా గాయపడి చికిత్స అనంతరం కోలుకున్నారు. చనిపోయిన దంపతుల పిల్లలిద్దరిని కేటీఆర్ వద్దకు తీసుకెళ్లగా సహాయం చేయడానికి సానుకూలత వ్యక్తం చేసినట్లు పెద్ది తెలిపారు. దీపికా, మదన్‌ల చదువు బాధ్యత తానే స్వయంగా తీసుకుంటానని కేటీఆర్ హామీ ఇచ్చారన్నారు. భవిష్యత్తులో కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, బీఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు పత్రినాయక్, పెద్ది స్వప్న, గోనె యువరాజు, చెన్నారావుపేట మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ - పర్వతగిరి



మండలంలోని ఏబీతండా గ్రామపంచాయతీ పరిధిలోని ఉట్టితండాలో చింతనెక్కొండ నుండి పర్వతగిరి వచ్చే ఆర్అండ్‌బి రోడ్డు మీద (దుర్గమ్మ గుడి ముందు) ఎస్సారెస్పీ కెనాల్ కు సంబంధించిన బ్రిడ్జి నిర్మించారు. ఈబ్రిడ్జి పూర్తిగా శిథిలావస్థకు చేరి కూలిపోయే స్థితిలో ఉందని, గుంతలు పడి ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇట్టి విషయంపై ఇటీవల స్థానిక తహసిల్దార్ టి.వెంకటస్వామికి వినతి పత్రం సమర్పించారు.అలాగే సంబంధిత ఐబీఏఈ, డిఈ లకు సమస్యపై వారి దృష్టికి తీసుకు వెళ్లినా ఎలాంటి ఫలితం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈరోడ్డు నుండి నిరంతరం వాహనాల రాకపోకలు సాగిస్తున్నారు. అలాగే రైతులు తమ పంట పొలాలకు నిరంతరం వెళుతూ ఉంటారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు గుగులోతు కిషన్ నాయక్, సురేష్, దేవేందర్, భద్రు, అశోక్, హాట్యా రమేష్, నాను, దేవా, రాజేందర్ తదితరులు కోరుతున్నారు. ఇట్టి విషయంపై నవ తెలంగాణ ఐబి ఏఈ ప్రశాంత్ కుమార్‌ను బుధవారం ఫోన్‌లో వివరణ కోరగా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి మరమ్మతులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మాజీ వైస్ చైర్ పర్సన్ మునిగాల పద్మ చిత్ర పటానికి నివాళి

నవతెలంగాణ -నర్సంపేట



మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్ పర్సన్ మునిగాల పద్మ చిత్ర పటానికి పలువురు నివాళులర్పించారు. బుధవారం పద్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ప్రముఖులు నివాళులర్పించారు. పద్మ భర్త, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పద్మ సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి, బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, పెద్ది స్వప్న, నాగిశెట్టి ప్రసాద్, మోతె జయపాల్ రెడ్డి, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, భానోతు సారంగపాణి, మండల శ్రీనివాస్ , వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు శింగిడికొండ మాధవ శంకర్, గోనెల రవీందర్, ఇర్కు కోటేశ్వరరావు, భూపాల్‌రావు, కౌన్సిలర్‌లు శీలం రాంబాబు, జుర్రు రాజు యాదవ్, గోల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా విద్యాలయంలో అధికారుల ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం జిఈసీఓ ఫ్లోరెన్స్, ఎంఈఓ చదువుల సత్యనారాయణలు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈతనిఖీల్లో ఉపాధ్యాయుల రిజిస్టర్, విద్యార్థుల రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్‌లను చూసి సిబ్బందితో మాట్లాడారు. కిచెన్, వాష్ రూమ్, స్టోర్ రూమ్‌లను తనిఖీ చేసి నాన్ టీచింగ్ స్టాఫ్ తో వివరాలు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. అనంతరం స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు చేసి విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయులు ఎప్పుడు మంచి ఫలితాలు వచ్చే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. విద్యాలయాన్ని గ్రామపంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించుకోవాలన్నారు. విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించే విధంగా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి: కలెక్టర్ దివాకర్ టిఎస్

నవతెలంగాణ-ములుగు



ఈనెల 30న ములుగు జిల్లాలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ కన్నాయిగూడెం మండలంలోని దేవాదుల ఇంటెక్ వెల్ పంప్ హౌస్ ను పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ నీటిపారుదల శాఖ మంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్, రహదారి, రివ్యూ సమావేశ ఏర్పాట్లను పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అనంతరం తుపాకులగూడెం గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను , అంగన్‌వాడీ కేంద్రాన్ని -1 తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. అంగన్‌వాడీ చిన్నారులకు, పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ విజయభాస్కర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగదీష్, డిఈ ప్రవీణ్, శరత్, తహసిల్దార్ సలీం, ఎంపిఓ, తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌కు ఘన స్వాగతం



రుద్రేశ్వర స్వామి, భద్రకాళి అమ్మవార్లను దర్శించుకున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

నవతెలంగాణ-వరంగల్

ప్రముఖ దేవాలయాలైన హనుమకొండలోని వేయి స్తంభాల గుడి, వరంగల్ లోని భద్రకాళి దేవాలయాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ బుధవారం దర్శించు కున్నారు. హనుమకొండ వరంగల్ జిల్లాల పర్యటన నేపథ్యంలో ముందుగా హనుమకొండ లోని వేయి స్తంభాల గుడిలో శ్రీ రుద్రేశ్వర స్వామిని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తదితరులతో కలిసి దర్శించుకునేందుకు రాగా జిల్లా అధికారులతో పాటు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో శ్రీ రుద్రేశ్వర స్వామి వారిని రాష్ట్ర గవర్నర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్య క్రమం అనంతరం ఆలయ పూజారులు గవర్నర్ కు ప్రత్యేక వస్త్రాలతో సత్కరించారు. దర్శనం అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మీడియాతో మాట్లాడుతూ చారిత్రక దేవాలయాలైన రామప్ప, వేయి స్తంభాల దేవాలయాలు ఎంతో సుందరంగా ఉన్నా యని, వేయి సంవత్సరాల పైగా చరిత్ర కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. విశిష్టమైన చారిత్రక నేపథ్యం కలిగిన ఇలాంటి ఆలయాలను కాపాడాలన్నారు. ఆలయాలను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు .వేయి స్తంభాల దేవాలయం నుండి నేరుగా భద్రకాళి అమ్మవారి ఆలయానికి చేరుకోగా ఆలయ పూజారులు, అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు ప్రత్యేక వస్త్రాలను ఆలయ పూజారులు అందజే శారు. ఈసందర్భంగా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ములుగు ఏరియా ఆస్పత్రిని సందర్శించిన గవర్నర్



పాము కాటుకు గురైన కానిస్టేబుల్ ప్రశాంత్‌కు పరామర్శ

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో రెండు రోజుల పర్యటన అనంతరం తిరుగు ప్రయాణంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ , రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖామంత్రి ధనసరి అనసూయ సీతక్కతో కలిసి జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిని సందర్శించారు. మంగళవారం బందోబస్తులో భాగంగా పాముకాటు గురైన గుండ్ల ప్రశాంత్ అనే గ్రేహౌండ్ కానిస్టేబుల్‌ను గవర్నర్ పరామర్శచి సంఘటన జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా గవర్నర్‌కు ఆస్పత్రిలో పేషంట్‌లకు అందిస్తున్న వైద్య సేవల గురించి అధికారులు వివరించారు. స్వయంగా రాష్ట్ర గవర్నర్, మంత్రి సీతక్క రోగులను అందుతున్న సేవలగురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పేషంట్‌లకు పండ్లు పంపిణీ చేశారు.



ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ బి.వెంకటేశం, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పీ శబరీష్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీశ్వర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ విష్ణుదేవ్‌వర్మకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి సీతక్క

తెలంగాణ రాష్ట్రానికి నూతనంగా గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ములుగు జిల్లాలో మొట్ట మొదటిసారిగా పర్యటించినందుకు గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే త్వరలో ములుగు జిల్లాలో ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని తన సొంతంగా అభివృద్ధి చేస్తానని చెప్పినందుకు గవర్నర్‌కు మా జిల్లా ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని మంత్రి తెలిపారు. అనంతరం గవర్నర్‌కు తన ఫోటోను బహుకరించారు.

సీపీఐ(ఎం) పార్టీ తోనే దేశంలోని సమస్యలకు పరిష్కారం



సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు సోమయ్య

నవతెలంగాణ-వరంగల్

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ భారత దేశంలోని అనేక దీర్ఘ కాలిక సమస్యలకు సరైన పరిష్కార మార్గాలు చూపించిన పార్టీగా ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని ప్రజల పక్షాన నికరంగా నిలబడిందని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పి.సోమయ్య అన్నారు. వరంగల్ రామన్నపేట రఘునాథ్ కాలనీ సీపీఐ(ఎం) కార్యాలయంలో వరంగల్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు సీపీఐ (ఎం) కార్యక్రమం, అనే అంశంపై రాష్ట్ర నాయకులు పి సోమయ్య పాఠాన్ని బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్క్సిజం లేనిజం ఆధారంగా దేశంలోని నిర్దిష్ట పరిస్థితులకు అంచనా వేసి వాటికి శాశ్వతమైన పరిష్కార మార్గాలు చూపెట్టినది సీపీఐ(ఎం) పార్టీ అని, భారతదేశంలో బూర్జువా పాలకవర్గాలు ఎప్పుడు ప్రజలను. మోసపూరిత విధానాలతో పాలిస్తూ నేటికీ దేశంలోని ఆకలి, దరిద్రం, యువత కు నిరుద్యోగం, కుల, మత ప్రాంతీయ వాదం మహి ళ లపై అఘాయిత్యాలు, రైతులు, కార్మికులు, కూలీలు లాంటి వారు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమ స్యలను ప్రజా ఉద్యమాల ద్వారానే పాలకవర్గాలను ఎండగట్టి, ప్రజలకు అండగా నిలిచే పార్టీగా భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు, దేశంలో కీలకమైన పాత్ర పోషిస్తున్నదని, అనేక రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చి విద్య, వైద్యం పట్ల ప్రజల ప్రయోజనాలు తీర్చగలిగే పరిపాలన అందించగలిగే పార్టీగానిలిచి, అదేవిధంగా ప్రజలు ఎదుర్కొనే ప్రతి సమస్య ప్రజా ఉద్యమాలు, వర్గ ఉద్యమాల ద్వారానే పరిష్కరించుకోవాలని, ఆచరణలో ప్రజా సమస్యలకు పరిష్కార మార్గం చూపిందని, నేడు యువత, మహిళలు విద్యా వంతులు ప్రజలు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ను బలోపేతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ శిక్షణ తరగతులకు సింగారబాబు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్.రంగయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నలిగంటి రత్నమాల, ముక్కెర రామస్వామి జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్, సాగర్, ఎండి బషీర్, ఏరియా కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శులు కందుకూరు రమేష్, దామర శ్రీనివాస్, బోయపల్లి బాలయ్య, పులుమాటిశివ, సింగారపు సుమన్, జన్ను యాక య్య,విజయ, ఎండి షమీం, చెవుల శ్రీనివాస్, నల్ల శ్రీనివాస్, వినోద్, క్రాంతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



గురుకులంలో అలంకరణ ప్రాయంగా నిఘా నేత్రాలు

మానిటర్‌లో చూడడమే తప్ప స్టోరేజ్ శూన్యం

గత ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ హయాంలో అస్తవ్యస్తం

నవతెలంగాణ-రాయపర్తి

తెలంగాణ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో ప్రభుత్వం నిరంతరం నిఘా కోసం చర్యలు చేపట్టి లక్షల రూపాయలు వెచ్చించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే పర్యవేక్షించవలసిన వారు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సీసీ కెమెరాలు అలంకరణప్రాయంగానే మిగిలిపోతున్నాయి. వివరాల్లోకి వెళితే మండల కేంద్రం శివారులోని గురుకుల పాఠశాలలో సుమారు 720 మంది బాలికలు విద్యనభ్యసిస్తున్నారు. వీరి రక్షణ కోసం గురుకుల హాస్టల్ ప్రాంగణం చుట్టూ, మెయిన్ గేట్ ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు వాటి పనితీరును చూడవలసిన గత ప్రిన్సిపాల్, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పనితీరు విషయంలో ఏమాత్రం దృష్టి పెట్టకపోవడంతో సీసీ కెమెరాలు స్వాగత తోరణాలుగా మిగిలిపోయాయి. సీసీ కెమెరాల ముందు ఉన్న విజువల్స్ మానిటర్ లో కనిపిస్తాయి తప్ప స్టోరేజ్ కావు. సీసీ కెమెరాల్లో రికార్డు అయిన వీడియోలు డీవీఆర్‌లో లేదా ఎక్కువ సంఖ్యలో సీసీ కెమెరాలు ఉంటే ఎన్‌వీఆర్ (నెట్వర్క్ వీడియో రికార్డర్) లో స్టోర్ కావడం జరుగుతుంది. కాని గురుకుల హాస్టల్‌లో సీసీ కెమెరాల్లో రికార్డ్ అయిన వీడియోలను భద్రపరిచే ఎలక్ట్రానిక్ పరికరాలు లేకపోవడం ఉన్నా ఆ ఒక్కటి పనిచేయకపోవడం శోచనీయం. ప్రభుత్వ యంత్రాంగం నుంచి వచ్చే మేయింటనెన్స్ డబ్బుల్లో చేతివాటం చూపకుండా సరైన రీతిలో పని చేస్తే ఇలాంటి తప్పిదాలు జరగకుండా ఉంటాయని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సీసీ కెమెరాల పనితీరులో గట్టి చర్యలు చూపాలని విద్యార్థినిల తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

రైతులు ఖాతాదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి

షేక్ అబ్దుల్, రహీం భారతీయ స్టేట్ బ్యాంకు రీజినల్ మేనేజర్

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఖాతాదారులతో బ్యాంకు సిబ్బంది గౌరవంగా మర్యాదపూర్వకంగా మసలు కోవాలని భారతీయ స్టేట్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ షేక్ అబ్దుల్ రహీం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని భారతీయ స్టేట్ బ్యాంక్ ఆవరణలో ఖాతాదారుల ఫిర్యాదుల పరిష్కారార్థం బ్యాంకు మేనేజర్ సూర్య ప్రకాష్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ఎం షేక్ అబ్దుల్ రహీం మాట్లాడారు. ముందుగా ఖాతాదారుల ఫిర్యాదులను బ్యాంకులో పడుతున్న సాధక బాధకాలను వరుస క్రమంలో ఒక్కొక్కరిని అడిగి తెలుసుకుని తిరిగి అదే క్రమంలో పరిష్కారం దిశగా సమాధానాలు ఇచ్చి ఖాతాదారులను సంతృప్తి పరిచారు. రుణమాఫీ విషయంలో పలువురు రైతులు ఖాతాదారుల సమస్యలకు పరిష్కారం దిశగా తన వంతు ప్రయత్నిస్తానన్నారు. ఇకపై బ్యాంకులో ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని తాను సభ పూర్వకంగా హామీ ఇస్తున్నానని, ఎలాంటి సమస్యలు తలెత్తినా తనకు ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు ఉంటాయనిన్నారు. అదేవిధంగా బ్యాంకు సిబ్బందికి కూడా ఖాతాదారుల పట్ల ఎలా నడుచుకోవాలో వందల మంది ఖాతాదారులు, నూతన ఖాతా కొరకు, లోను కొరకు వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా నిధానంగా వారి సమస్యను పరిష్కరించే దిశగా సమాధానం ఇవ్వాలన్నారు. ఆర్ఎం రహీం సమాధానాలతో ఖాతాదారులు సంతృప్తి చెందడంతో పాటు తెలియని ఎన్నో రకాల సమస్యలను తెలియపరచినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్ , అగ్రికల్చర్ ఆఫీసర్ జితేందర్ రెడ్డి అగ్రికల్చర్ అధికారులు రుణమాఫీ కానీ రైతులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

రౌడీ షీట్స్‌ను పున:పరిశీలించాలి

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

నెలవారి నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ డాక్టర్ శబరిష్



నవతెలంగాణ-ములుగు

రౌడీ షీట్స్‌ను పునః పరిశీలించాలని, గంజాయి తరలి ంచినా, అమ్మిన వారిపై హిస్టరీ షీట్ నమోదు చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ బుధవారం నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఈ నెలలో నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత నెలతో పోలిస్తే పరిష్కరించబడిన కేసుల వివరాలను అడిగి తెలుసుకుని పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. దొంగతనాలు ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చూడాలని ఇందుకోసం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్ద ఎత్తున సీసీటీవీ కెమెరాలను అమర్చాలని, ఇప్పటికే చాలా చోట్ల సీసీటీవీ కెమెరాలను అమర్చగలిగామని నేర పరిశోధన నేర నిరూపణలో సీసీటీవీలో పాత్ర చాలా ప్రాముఖ్యం కలిగి ఉన్నదని ఎస్పీ తెలిపారు. రౌడీషీటర్ గా నమోదయి తన తప్పును తెలుసుకొని గత కొన్ని సంవత్సరాలుగా మంచి ప్రవర్తనను కలిగి ఉన్న రౌడీ షీట్లపై పున:పరిశీలించాలని, గంజాయి తరలించినా, అమ్మిన వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని గంజాయి తరలించే, అమ్మే వారిపై నిఘా వ్యవస్థను బలోపేతం చేస్తామని పట్టుబడిన వారిపై నార్కోటిక్స్ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ మహేష్ బి.గితే, ఏఎస్పీ ఏటూర్ నాగారం శివం ఉపాధ్యాయ, అదనపు ఎస్పీ సదానందం, ములుగు డీఎస్పీ నలువాల రవీందర్, డిఎస్పి డిసిఆర్బి రాములు, సీఐ ములుగు శంకర్, సిఐ పస్రా రవీందర్, సిఐ ఏటూరునాగారం అనుముల శ్రీనివాస్, సిఐ వెంకటాపురం కుమార్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వర్ రావు, ఎస్సై వెంకటాపూర్ సతీష్, ఎస్సై పస్రా కమలాకర్, ఎస్సై తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్సై ఏటూర్ నాగారం తాజుద్దీన్, ఎస్సై మంగపేట టీవీ సూరి, ఎస్సై వాజేడు హరీష్, ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, డిసిఆర్బి ఎస్ఐ షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటేషన్లపై పనిచేస్తున్న ఉపాధ్యాయులను పాఠశాలలకు తిప్పి పంపాలి

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ



నవతెలంగాణ-గోవిందరావుపేట

జిల్లా విద్యాశాఖలో డిసిఈబి లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను పాఠశాల విధులకు పంపించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ములుగు జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం చల్వాయిలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ములుగు జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు ముక్తకంఠంతో మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖలో డిసిఈబిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను పాఠశాల విధులకు పంపాలని పిలుపునిచ్చారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించకూడదని స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికి వాటిని తుంగలో తొక్కడంలో సిద్ధహస్తుడైన జిల్లా విద్యాశాఖాధికారి కొంత మంది ఉపాధ్యాయులను ఏళ్ళతరబడి జిల్లా విద్యాశాఖా కార్యాలయంలో, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డులో పనిచేయించుకుంటున్నారు. వీరి డిప్యూటేషన్లు రద్దు చేసి వెంటనే వారి పాఠశాలలకు పంపాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు చాపబాబు డిమాండ్ చేశారు. జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డులో ఏళ్ల తరబడి పనిచేస్తున్న యాసమ్ విక్రమ్ రాజ్ ఇటీవల జరిగిన బదిలీల్లో అక్రమ పద్ధతుల్లో మెరుగైన స్థానాన్ని పొందడానికి ప్రయత్నించాడని, జిల్లా విద్యాశాఖలో పాతుకపోయి పైరవీకారిగా మారిన ఇతనిని తక్షణమే తనకు కేటాయించిన ఏకోపాధ్యాయ పాఠశాలయైన ఎంపిపిఎస్ ప్రాజెక్ట్ నగర్ పంపాలని తాము డిమాండ్ చేస్తున్నమన్నారు. అలాగే సబ్జెక్ట్ టీచర్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతుంటే గణితం బోధించే ఏ.శ్రీనివాసు అనే ఉపాధ్యాయున్ని కార్యాలయ పనులకు పరిమితం చేయడం సరికాదని, అతనిని వెంటనే జెడ్‌పిహెచ్ఎస్ ఏటూర్ నాగారానికి పంపాలి. మారుమూల ప్రాంతమైన ఎంపిపిఎస్ జంపంగవాయిలో పని చేసే ఎండీ. అబిద్ డిప్యూటేషన్ రద్దుచేసి తిప్పి పంపాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి అక్రమ డిప్యూటేషన్ల ను ప్రక్షాళన చేయనిచో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలియజేసింది. ఈకార్యక్రమంలో యు యస్పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు వాసుదేవ రెడ్డి, గన్‌రెడ్డి ఆదిరెడ్డి, హట్కర్ సమ్మయ్య, రేగా నరేంద్ర కుమార్, పొడేటి సమ్మయ్య, పల్లె నాగరాజు, జక్కుల వెంకటస్వామి, చంద్రారెడ్డి, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ములుగు మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- ములుగు



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ములుగు మండల కమిటీని బుధవారం ఎన్ను కున్నట్లు టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు హట్కర్ సమ్మయ్య తెలిపారు. ములుగు మండల టీపీటీఎఫ్ అధ్యక్షులుగా వైనాలస్వామి, ఉపాధ్యక్షులు గా సబ్బాని రవీందర్, పోరిక రఘు రాంనాయక్, బానోతు బద్రు నాయక్, ప్రధాన కార్యదర్శిగా పాల ఉప్పసామి, కార్యదర్శులుగా బజ్జూరి రమేష్, కొత్తపల్లి కేదారి, పొగాకుల రతన్‌కుమార్ , ఆడిట్ కన్వీనర్ గా భూక్య గోపి సింగ్, జీవో కమిటీ మంకిడి శ్రీనివాస్‌లను నియ మించినట్లు జిల్లా అధ్యక్షులు హట్కర్ సమ్మయ్య తెలిపారు. ఈకార్యక్రమం జిల్లా కమిటీ సభ్యులు పాల ఉప్ప స్వామి, పోరిక రఘురాం ఆధ్వ ర్యంలో జరిగింది. ఈసందర్భంగా నూతన అధ్యక్షులు వైనాల స్వామి మాట్లాడుతూ మండలంలోని పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తానని తన ఎంపిక సహకరించిన జిల్లా కమిటీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిని కలిసిన టీఎన్జీవోస్



నవతెలంగాణ-సుబేదారి

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిని టీఎన్జీవోస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగులకు సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా వీలైనంత తొందరలో జిల్లా లోని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకు వస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేయడమే కాకుండా ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పిన కొండా మురళికి ఉద్యోగుల పక్షాన కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హులకు అందేలా పనిచేస్తామని,జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్,కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్,సారంగపాణి, మోయిజ్,లక్ష్మి ప్రసాద్,జిల్లా నేతలు సురేష్,రాజేష్ ఖన్నా, నరేష్, ప్రణయ్, రాజేశ్వర్, ఉదయ్, భగవన్ రెడ్డి, మెహబూబ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గవర్నర్‌ను కలిసిన అజీజ్‌ఖాన్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ వరంగల్ పర్యటనలో భాగంగా బుధవారం హనుమకొండ జిల్లా కార్యక్రమంలో విచ్చేసిన గవర్నంను మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

గవర్నర్‌ను కలిసిన టీజీఓ అధికారులు

నవతెలంగాణ-సుబేదారి



తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ,ఉమ్మడి వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నుమర్యాదపూర్వకంగా కలిసిపుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు మాట్లాడుతూ కొత్త రాష్ట్రం గా ఏర్పడటానికి తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల పాత్రను వివరిస్తూ తెలంగాణ అభివృద్ధి లో అధికారుల ,ఉద్యోగస్తులందరి పూర్తి సహాయ సహకారాలు అందించడం గూర్చి వివరించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీ ణ్‌కుమార్, ఈగ వెంకటేశ్వర్లు, కిరణ్‌కుమార్, రాజేష్‌కుమార్, అన్వర్ హుస్సే న్, డాక్టర్ మహేష్ కుమార్, రవింద్ర, రాజేష్‌కుమార్, అజహరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి : ఏసీపీ



నవతెలంగాణ-ధర్మసాగర్

సైబర్ నేరాలపైన, వాటి సెక్యూరిటీలపైన కూడా పరిజ్ఞానం ఉండే విధంగా ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని సైబర్ సెక్యూరిటీ ఏసీపీ విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చిన్న విజ్ఞాన వేదిక సహకారంతో సైబర్ సెక్యూరిటీపై హెచ్‌ఎం మురళీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఏసీపీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు డిజిటల్ యుగంలో ఉన్నారని తెలిపారు. ఆన్లైన్లో ఎక్కువ సమయం గడుపుతూ సైబర్ మోసాలకు, బెదిరింపులకు గురవుతున్నారని ఆరోపించారు.అందుకే ఆన్లైన్లో ఎలా గోప్యతను నిర్వహించుకోవాలో, బాధ్యతాయుతమైన డిజిటల్ పౌరసత్వం కోసం శాస్త్ర సాంకేతికాలను ఆకలింపు చేసుకునేందుకు ప్రతి విద్యార్థిని విద్యార్థులు సైబర్ సెక్యూరిటీ అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా తల్లిదండ్రులకు వద్దులకు వివరించే విధంగా దృష్టి సారించి వాటిని అరికట్టాలన్నారు. అనంతరం జన విజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా అధ్యక్షులు విశ్రాంత అటవీశాఖ అధికారి పురుషోత్తం విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెంచేందుకు పర్యావరణ పరిరక్షణ విషయాలు తెలుపుతూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సామాజిక తనిఖీ గ్రామసభలు

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని 24 గ్రామాలలో 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులపై 15 వ సామాజిక తనిఖీ సభ్యులు బుధవారం మొదటివిడతలో ఐదు గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు. మండలంలోని కాట్రపల్లి, గోవిందాపూర్, తహరాపూర్, వసంతాపూర్, మైలారం గ్రామాల్లో సామాజిక తనిఖీ టీం సభ్యులు ఉపాధి పనులపై విచారణ చేపట్టి, రికార్డులను పరిశీలించి, కూలీలతో మాట్లాడి బుధవారం ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలలో ఉపాధి పనులలో జరిగిన పొరపాట్లను వెల్లడించి బాధ్యుల నుండి వివరణ తీసుకున్నారు. ఈ గ్రామ సభల్లో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, సామాజిక తనిఖీ టీం సభ్యులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌నగర్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ భగత్ సింగ్ నగర్‌లో పోచమ్మ బోనాలను కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మంద మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మంద మల్లేశం మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షంతో కాలనీవాసులంతా సుఖసంతో షాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

కేయూ పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీలోని హ్యూమనటీస్ బిల్డింగ్‌లో పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ గా సోల్తి కిరణ్ గౌడ్, జనరల్ సెక్రెటరీగా డాక్టర్ కె.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా డాక్టర్ సుభాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ విజయ్ కుమార్, ట్రెజరర్‌గా డాక్టర్ కెవిఎస్.నరేందర్, అడ్వైజర్‌గా డాక్టర్ ఎంకే.సుమంత్, డాక్టర్ ఓ.మోహన్, కో-ఆర్డినేటర్‌గా రాజేంద్రప్రసాద్ లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.

ఈ సందర్భంగా సోల్తి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలోని పార్ట్ టైం లెక్చరర్స్ అందరి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా ఫుల్ వర్క్ లో ఉన్న ప్రతి పార్ట్ టైం అధ్యాపకులకు ఎస్ ఎఫ్ సి రెగ్యులర్ అని తేడా లేకుండా కన్వర్షన్ కోసం యూనివర్సిటీ ఉన్నతాధికారులు ప్రభుత్వ పెద్దల ప్రజా ప్రతినిధుల సహాయ సహకారంతో మన సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

హనుమకొండ రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ
- రెడ్‌క్రాస్‌లో తలాసీమియావార్డు ప్రారంభం



నవతెలంగాణ-నయీంనగర్

తలసీమియా వ్యాధిగ్రస్తులకు హనుమకొండ రెడ్‌క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణుదేవ్ వర్మ అన్నారు. హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ ప్రాంగణంలో తలసీమియా బాధితుల కోసం నూతనంగా నిర్మిం చిన తలసీమియా వార్డును బుధవారం ముఖ్యఅతిథిగా పాల్గొన్ని శిలాఫలకంఆవిష్కరించి తలసీమియా పిల్లలకు పండ్లు పంపిణి చేశారు. ముందుగా హనుమకొండ జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పి.ప్రావీణ్య, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, పాలకవర్గం గవర్నర్‌కు ఘనంగా స్వాగతం పలికి బొకే అందజేశారు. జూనియర్ రెడ్ క్రాస్ విద్యార్థులు బ్యాండ్ మార్చ్‌తో గవర్నర్‌ను స్వాగతించారు. అనంతరం రెడ్ క్రాస్ ఆవరణలో జెండాఎగురవేసి, పూలమొక్క నాటారు. ఆ తరువాత జనరిక్ మెడికల్ షాప్ సందర్శించి మందుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెడ్ క్రాస్ కాన్ఫరెన్స్ హాల్‌లో రెడ్ క్రాస్ కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి హనుమకొండ రెడ్ క్రాస్ కార్యక్రమాల గురించి వివరించారు.

ఈ సందర్భంగా రాష్ట గవర్నర్, రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ తెలంగాణలో గవర్నర్‌గా వచ్చిన తరువాత మొట్ట మొదటి అధికారిక ప్రారంభోత్సవ కార్యక్రమం హనుమకొండ రెడ్‌క్రాస్ తలాసీమియా వార్డు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రక్తదానమే కాకుండా ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హనుమకొండ రెడ్ క్రాస్ అభ్యున్నతికి ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందించమని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు తెలిపారు. హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ తలసీమియా బాధితులకు చేస్తున్న సేవలకు రెడ్ క్రాస్ పాలకవర్గాన్ని అభినందించారు. రెడ్ క్రాస్ సొసైటీ కి అన్ని వదల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.



ఈ కార్యక్రమం లో కూడా చైర్మన్ ఏనుగుల వెంకట్ రామ్ రెడ్డి, హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణగౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవి.శ్రీనివాస్‌రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణు గోపాల్, డాక్టర్ ఎం.శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి, డాక్టర్ సంధ్యా రాణి, బిళ్ళ రమణారెడ్డి, బాశెట్టి హరిప్రసాద్, హనుమకొండ డి ఎం హెచ్ ఓ డాక్టర్ లలితా, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, వరంగల్ పబ్లిక్ స్కూల్ జూనియర్ రెడ్ క్రాస్ విద్యార్థులు , జీవితకాల సభ్యులు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

కవులు, కళాకారులు, అవార్డు గ్రహీతలతో గవర్నర్ చర్చాగోష్టి







నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో రాష్ట్రగవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ వరంగల్, హనుమ కొండ జిల్లాలకు చెందిన జిల్లాకు వివిధ రంగాలకు చెందిన ప్రఖ్యాతిగాంచిన 40 మంది కవులు కళాకారులు రచయితలు జాతీయ అంతర్జాతీయ అవార్డులు పొందిన క్రీడాకారులు, సామాజిక కార్యకర్తలు పలు రంగాలకు చెందిన ప్రముఖులు డాక్టర్ లంక శివరాంప్రసాద్(రచయిత), మొహమ్మద్ అన్వర్ మియా ఐఎంఏ ప్రెసిడెంట్, మండల పరశురాములు సామాజిక కార్యకర్త, గుల్షన్‌ఉర్దూ రచయిత, నాగరాజు జాతీయ బ్లైండ్ పారాజోడో అవార్డు గ్రహీత, రోహన్ సింగ్ జాతీయ అవార్డు గ్రహీత, పిట్టలరాములు చేనేత జాతీయఅవార్డు గ్రహీత, వెంపటి శ్రావణి ప్రఖ్యాత కూచిపూడి నృత్య కళాకారుని, గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత, కొంగ రజిత మహిళాశక్తి అవార్డు గ్రహీత, హనుమకొండ జిల్లా నుండి అంపశయ్య నవీన్ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, పొట్లపల్లి శ్రీనివాసు కవి రచయిత, గజ్జల రంజిత్ శివతాండవం కళాకారుడు, పాండురంగారావు ఇంటాక్ కో కన్వీనర్, నెల్లుట్ల రమాదేవి కవి రచయిత, అజిత్‌ఖాన్ ఆల్ ఇండియా గోల్డ్ మెడలిస్ట్, సారంగపాణి ప్రముఖ క్రీడాకారుడు, లక్ష్మీ కాంతారావు సహృదయ నాటక సంఘం ప్రవీణ్ తానా ప్రెసిడెంట్ డాక్టర్ విజయచందర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ ప్రెసిడెంట్ లతో చర్చ కవులు కళాకారులు అవార్డు గ్రహీతలతో గవర్నర్ చర్చాగోష్టి జరిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచారపౌర సంబంధాలశాఖల మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామి రెడ్డి, హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వ్యాఖడే, డిఎఫ్ఓలు అనుజ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.









విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తితో సాగుదాం





- సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసుదేవరెడ్డి
- సీపీఎం హన్మకొండ సౌత్ మండల నాయకులు నోముల కిషోర్

నవతెలంగాణ-నయీంనగర్

బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన విద్యుత్ అమరవీరుల కు బుధవారం పిఎఫ్ భూపోరాట కేంద్రంలో పూలమాలవేసి నివాళులర్పించారు. 2000 సంవత్సరంలో విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా బషీర్‌బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరులకు వారి 24వ వర్థంతి సందర్భంగా సీపీఐ(ఎం) మండల నాయకులు ఎన్నము వెంకటేశ్వర్లు అధ్యక్షతన అంబేద్కర్ విజ్ఞానకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ స భ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆనాడు చంద్రబాబునాయుడు విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకురావటానికి ప్రయత్నిస్తే విద్యుత్‌రంగం ప్రభుత్వ రంగంలోనే ఉండాలి, ప్రైవేటీకరించొద్దని డిమాండ్ చేస్తూ ఆనాడు 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాటం చేశామన్నారు. ఆనాటి పోరాటం, విద్యుత్ అమరవీరుల త్యాగాల వల్ల రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు క్రాస్ సబ్సిడీని పాలకులు ఇస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల జాబితాలోని విద్యుత్‌ను లాగేసుకొని సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. 24 ఏండ్లు గడుస్తున్నా ఆనాటి విద్యుత్ పోరాట దృశ్యాలు కండ్ల ముందే మెదలాడుతున్నాయన్నారు. ఆనాటి ఘటన యాధృచ్ఛికమైనది కాదని, ప్రభుత్వ విధానాలకు సంబంధించినదని చెప్పారు. పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడక తప్పదని హెచ్చరించారు. విద్యుత్ పోరాటం, ముగ్గురు అమరవీరుల త్యాగాలవల్లే నేటికి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచాలంటే పాలకులు భయపడుతున్నారని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణల వల్ల ప్రజలపై భారం పడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఆలకుంట యాకయ్య, శాఖ కార్యదర్శులు శ్రీకాంత్, స్రవంతి, చామంతి, మనోహర్, శ్వేత, పార్టీ సభ్యులు, గుడిసేవాసులు హాజరు అయ్యారు.

అమరవీరుల స్ఫూర్తితో మరో పోరాటం

సుబేదారి : హన్మకొండ, విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో మరో పోరాటం చేయాలని సీపీఎం హన్మకొండ సౌత్‌మండల నాయకులు నోముల కిషోర్ అన్నారు. బుధవారం 49వ డివిజన్ తెలంగాణ జంక్షన్ లో విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విద్యుత్ అమరవీరుల చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నాటి తెలుగుదేశం ప్రభుత్వం మొండిగా వ్యవహరించి విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ అనే ముగ్గురు ఉద్యోగులను పొట్టనపెట్టుకున్నదని, వారి పోరాట ఫలితమే నేటికీ ఉచిత విద్యుత్ అమలు అవుతోందని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక, అప్రజాస్వామికంగా విద్యుత్ సవరణ బిల్లును ఆమోదింపజేసుకుంటోందని, ఇది దుర్మార్గమైన చర్య అని ఖండించారు.

తక్షణమే ఆ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉచిత విద్యుత్ దూరం చేసి, పెట్టుబడిదారుల మెప్పు పొందడానికి కేంద్రం కుట్ర పన్నుతోందని విమర్శించారు. ప్రజల కోసం ప్రాణత్యాగాలు చేసిన చరిత్ర ఒక్క కమ్యూనిస్టులకే ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో రమ, కావ్య, కరుణాకర్, సంపత్, యేసు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-లింగాలగణపురం



మండల కేంద్రంలో వీరన్న గుట్టకు శ్రీవీరభద్ర స్వామి గుడి నిర్మాణం కొరకు తనవంతు సహాయంగా దయ్యాల సత్యనారాయణ రూ.51వేలు విరాళంగా బుధవారం ఆలయ అభివృద్ధి కమిటికి అందజేశారు.

తొలగించిన చోటే గద్దెను తిరిగి నిర్మించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని రాఘవాపూర్‌లో దరంబాయి దగ్గర రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ గద్దె తొలగింపుపై గ్రామ దళితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి సమాచారం లేకుండా తొలగించడం ఏంటని ప్రశ్నించారు. జెండాగద్దెను తొలగించిన ఆస్థలంలోనే తిరిగి గద్దెను నిర్మించాలంటూ బుధవారం జీపీ ముందు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సింగపురం ఉదయ్, ఏడేళ్లి ఐలయ్య, రాంబాబు, గుండెజాన్, గాదెపాక రామచంద్రం, గుర్రపు సత్యనారాయణ, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని వీఎస్ఆర్‌నగర్ గ్రామ నివాసి అయిన కాలియా చిట్టిబాబు భార్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ కట్కూర్, విఎస్ఆర్ నగర్ గ్రామస్తులు తదిత రులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీపై నేడు సీపీఐ (ఎం) ధర్నా

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రైతులకు పూర్తి స్థాయిలో ప్రభుత్వం రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు సీపీఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట పెద్దయెత్తున ధర్నా చేపట్టనున్నట్లు మండల కార్యదర్శి మునిగెల రమేష్ తెలిపారు. రైతులకు ఏలాంటి సందేహాలు ఉన్నా పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు తీసుకువస్తే వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకునే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.



సీఎం రేవంత్ ఇచ్చిన హామీని నెరవేర్చాలి

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన ర్యాలీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల కు ఇచ్చిన హామీని నెరవేర్చాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ జేఏసీ అధ్యక్ష కార్యదర్శులు జె వసంతలక్ష్మి, వేణు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో జేఏసీ కమిటీ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలోని జయశంకర్, అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రం అందజేశారు. అనంతరం జయశంకర్ కూడలి నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఈవో రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యా శాఖ-సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. గత ఏడాది ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరసన దీక్షలో పాల్గొన్న అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమ్మెకు మద్దతు తెలిపి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనేసమగ్ర శిక్ష ఉద్యోగులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి తమ సమస్యలు నివేదించినా ప్రయోజనం లేకుండా పోతోందని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులందరికి ఉద్యోగభద్రత కల్పించి ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ.10 లక్షలు, ఆరోగ్య భీమా రూ.5 లక్షల సౌకర్యం, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు రూ.20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు రూ.15లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకుపోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాక్ బాధ్యులు చాంద్ పాషా, సునీత, సత్యనారాయణ, సుదర్శన్, శ్రీను, రాజు, నరేష్, హరీష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్‌లో సినిమా షూటింగ్



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం సినిమా షూటింగ్ ప్రారంభించారు. పూజా కార్యక్రమాల అనంతరం పెద్దల సమక్షంలో డైరెక్టర్ బుర్రి రాకేష్ క్లాప్ కొట్టి 'దేశానికి ఒక్కడు' సినిమా షూటింగ్ ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్, కాటారం, మహాముత్తారం భూపాలపల్లి మండలాల్లోని సినిమాపై కొంత అవగాహన ఉన్న యువతను తీసుకొని సినిమా షూటింగ్ చేసినట్టు వారు తెలిపారు.

లోకేందర్ జ్ఞాపకార్థం డప్పులు పంపిణీ

నవతెలంగాణ-రేగొండ



మండలం లోని దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బోళ్ళ రామ్ తన తండ్రి బోళ్ల లోకేందర్ జ్ఞాప కార్థం బుధవారం గ్రామంలోని డప్పు కళాకారులకు డప్పులు అందజేశారు. ఈ సంద ర్భంగా రాము మాట్లాడుతూ తన తండ్రి పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్ర తి ఒక్కరికి సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ కమిటీ సభ్యులు వినయ్ కుమార్, బండి తిరుపతి, మాజీ సర్పంచ్ బొక్క భాస్కర్, మహేందర్, పోగు శీను, తదితరులు పాల్గొన్నారు.

గణపురంలో ఘనంగా ఉట్ల పండగ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో బుధవారం కృష్ణాష్టమి, ఉట్ల పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శ్రీ నాగ లింగేశ్వరస్వామి రెడ్డిగుడి దేవాలయం వద్ద, పట్టాభి రామచంద్ర స్వామి ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లి ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. పట్టాభి రామచంద్రస్వామి దేవాలయ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్‌గౌడ్, రావుల సురేష్‌గౌడ్, శ్రీరామ యువజన సంఘం సభ్యులు తాళ్లపల్లి సాయి, హర్ష వర్ధన్, తాళ్లపల్లి ప్రశాంత్, దూలం సుజిత్ కుమార్, మామిండ్ల వెంకటేశ్వర్లు గౌడ్, మార్క మనహర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోకులాష్టమి

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని సుప్రసిద్ధ శ్రీలక్ష్మీనరసింహస్వామి కొడవటంచ ఆలయంలో బుధవారం శ్రావణమాసంలో భాగంగా గోకులాష్టమి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆధ్వర్యంలో ఉట్ల సేవ, వసంతోత్సవం-రంగులు చల్లుట వంటి కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఉట్టి కొట్టిన వారికి బహుమతులు అందజేశారు. కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్, ఉత్సవ కమిటీ చైర్మన్ ముల్కనూర్ బిక్షపతి, ఆలయ అర్చకులు, బుచ్చమాచార్యులు, శ్రీనివాసచార్యులు సిబ్బంది శ్రవణ్ సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొటగుళ్ళు పరిరక్షణ కమిటీ పూజలు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలతోగ్రామదేవతలను ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు నాగరాజు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవం గ్రామస్థులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పవిత్ర శ్రావణ మాసం పురస్కరించుకుని చివరి బుధవారం పోచమ్మకు బోనాలతో మొక్కులు సమర్పించుకున్నారు. డప్పు వాయిద్యాల నడుమ,శివ సత్తుల పూనకాలతో గ్రామ వీధులలో ఊరేగింపుగా బోనాలు నెత్తిన ఎత్తుకుని పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పోచమ్మ వద్దకు చేరుకుని బోనం సమర్పించారు.

రామాలయంలో పల్లకి సేవా కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం రామాలయంలో బుధవారం కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రధాన ఆలయం రాజగోపురం ముందు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఏ మారుతి, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, వేద పండితులు, అర్చక స్వాములు, సిబ్బంది, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాళేశ్వరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసరెడ్డి ఉట్టికొట్టి రూ.1016 నగదు బహుమతి పొందారు. దేవస్థానం ఈవో మారుతి, ఆలయ పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్ బహుమతి అందజేశారు. పుర ప్రముఖులు, దేవస్థానం పండితులు సిబ్బంది పాల్గొన్నారు.

తప్పుడు వీడియో ప్రచారం చేసిన ఇద్దరిపై కేసు నమోదు

కొయ్యుర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

తప్పుడు వీడియో ప్రచారం చేసి, తప్పుడు సమాచారం అందించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లుగా కొయ్యుర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్ బుధవారం తెలిపారు. ఈ నెల 20న కెపిఎస్ బ్రిక్స్ కొయ్యురులో పని చేసే ఒడిస్సాకు చెందిన వలస కార్మికుడు నరేంద్ర మోజె ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మహాదేవపూర్ ప్రభుత్వ హాస్పిటల్‌లో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని మృతుడి తండ్రికి అప్పగించారు. ఒడిస్సా తీసుకొని వెళ్లే స్థోమత లేని మృతుడి తండ్రి, కుటుంబ సభ్యుల కోరిక మేరకు కొయ్యురు పోలీస్, కొయ్యురు గ్రామ పెద్దమనుషులు, బ్రిక్స్ యాజమాన్యం సహకారంతో చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యుల సమక్షంలో కొయ్యురు గ్రామ శివారులో ఈనెల 21న అంత్యక్రియలు జరిపించారు. ఈనంతరం పాతిపెట్టిన ప్రదేశాన్ని ఇద్దరు ఆకతాయి వ్యక్తులు వీడియో తీసి మర్డర్ చేసి శవాన్ని పాత్తిపెట్టారని తప్పుడు సమాచారం ఇస్తూ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, పోలీస్ వ్యవస్థకి భంగం కలిగించే లా వాట్సాప్ గ్రూప్ లలో పోస్టు చేశారు. సదరు ఇద్దరు వ్యక్తులపై కొయ్యురు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు ప్రజలు నమ్మొద్దని అన్నారు. ప్రజలు ఏదైనా సమాచారం గ్రూపులలో సర్క్యులేట్ చేసే ముందు ఒకసారి చెక్ చేసుకోవాలని సూచించారు.

'మహాలక్ష్మి స్కీమ్' ఎఫెక్ట్..



రోజు ఆదాయం గతంలో రూ.15లక్షలు, ప్రస్తుతం రూ.21లక్షలు
భూపాలపల్లి ఆర్టీసీ డీపోకు పెరిగిన ఆదాయం
కనుకనూరు, గోదావరిఖని రూట్లలో బస్సులు సర్వీసులు పెంచాలని ప్రయాణీకుల వేడుకోలు

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్-భూపాలపల్లి జిల్లా డిపో పరిధిలో మొత్తం 84 బస్సులు ఉన్నాయి. ఇందులో ఆర్టీసీ 59, మిగిలినవి 25 ప్రైవేట్ బస్సులు ఉన్నాయి. ఆర్టీసీ కార్మికులు 345మంది ఉండగా, ఇందులో కండక్టర్లు 145, డ్రైవర్లు 130, ఆఫీసు అండ్ గ్యారేజ్ మెయింటెనెన్స్ స్టాప్ ప్రైవేట్ డ్రైవర్స్ 50 మంది, ప్రైవేటు బస్సు డ్రైవర్లు 25మంది, బస్సుకు ఇద్దరు చొప్పున 50మంది ఉన్నారు. డిపో రోజువారి ఆదాయం రూ.21లక్షలు కాగా, ఇందులో 60 శాతం మంది మహాలక్ష్మి వినియోదారులు, మిగతా 40శాతం మంది సాధారణ ప్రజలు ఆర్టీసీని వినియోగించుకుంటున్నారని డిపో మేనేజర్ జి లక్ష్మీనారాయణ తెలిపారు.

ఒక బస్సు మినిమం 450 కిలోమీటర్లు తిరుగుతుందని పేర్కొన్నారు. బస్సులు మొత్తం రోజువారిగా 35 వేల కిలోమీటర్లు తిరుగుతుండగా, రోజు వారి ప్రయాణికుల సంఖ్య 30 వేలు ఉంటోంది. కాగా సూపర్ లగ్జరీ బస్సులు 11 ఉన్నాయి. ఇవి హైదరాబాద్ భూపాలపట్నం సిరొంచ వరకు సర్వీసు ఉంటుంది. ఎక్స్‌ప్రెస్ బ స్సులు 39 ఉండగా హనుమకొండ కాళేరం వరకు నడుస్తున్నాయి. పల్లె వెలుగు బస్సులు 26ఉండగా గోదావరిఖని సింగారం వరకు నడుస్తున్నాయి.

గతంలో ఒకరోజు ఆదాయం రూ.15 లక్షలు ఆర్టీసీ డిపోకు రాగా, ప్రస్తు తం మహాలక్ష్మి స్కీమ్ వచ్చిన తర్వాత రూ. 21,00,000కు చేరినట్టు డిపో మేనేజర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలకు బస్సు సౌకర్యం ఉందని పేర్కొన్నారు. కాగా కనుకనూరు గోదావరిఖని రూట్లలో బస్సు సర్వీసులు పెంచాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

దడపుట్టిస్తున్న 'సీజనల్'





విజృంభిస్తున్న జ్వరాలు.. ఆస్పత్రుల్లో పెరుగుతున్న ఓపీలు

దోమల వ్యాప్తి, పరిసరాల అపరిశుభ్రతే కారణం
సమయపాలన పాటించని వైద్య సిబ్బంది... రోగులకు తప్పని ఇక్కట్లు

వైరల్ ఫీవర్ కేసుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. చిన్నాపెద్ద అనే తేడా లేకుండా అందరూ ఆస్పత్రి పాలవుతున్నారు. దీంతో ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. ఇందుకు జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రా వు మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రమే నిదర్శనం.



నవతెలంగాణ-మల్హర్‌రావు

తాడిచెర్ల పీహెచ్‌సీ పరిధిలో సుమారు 25వేల జనాభా ఉంది. సాధారణ రోజులప్పుడు ఓపీ 30 నుంచి 40 దాకా ఉండేది. ప్రస్తుతం అవుట్ పేషంట్ల(ఓపీ) సంఖ్య సుమారు 100 దాకా పెరిగింది. వీరిలో జ్వరపీడితులు అధికంగా ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. దగ్గు, జలుబు, జ్వరం, ఒళ్లునొప్పులు, వాంతులు, విరేచనాలతో ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ప్రైవేట్ ఆస్పత్రుల్లో కూడా ఇదే పరిస్థితి. రోగులతో కిటకిటలాడుతున్నాయి. డయేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, వైరల్ ఫీవర్, జలుబు, దగ్గు, ఒళ్లునొప్పులతో సతమతమవుతున్నారు. అసలే సీజనల్ వైరల్ విష జ్వరాలు విజంభిస్తున్న నేపథ్యంలో తాడిచెర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారితోపాటు సిబ్బంది సమయపాలన పాటించడం లేదని పలువురు రోగులు ఆరోపిస్తున్నారు. ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ తప్పా మిగతా సిబ్బంది, వైద్యాధికారి సమయపాలన పాటించకపోవడం పరిపాటిగా మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బుధవారం 11 గంటలైనా వైద్యాధికారి రాకపోవడంతో రోగులు ఉదయం 8గంటల నుంచి నిరీక్షించారు. కాగా ఆగస్టు నెలలో ఓపీ కేసులు అధికంగా నమోదైనట్టు వైద్యాధికారులు తెలిపారు. సీజనల్ వ్యాధుల బారీన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అనారోగ్య సమస్యలు తలెత్తితే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులకు చూపించుకోవాలని సూచిస్తున్నారు.

వైద్య సేవలు అందేలా చూడాలి



తాడిచెర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సేవలు అందిస్తామని ఉన్నతాధికారులు చెప్పడమే తప్ప ఆచరణలో అమలు కావడం లేదు.వైద్యాధికారితోపాటు సిబ్బంది సమయ పాలన పాటించడం లేదు.దీంతో రోగులు ఆసుపత్రి వద్ద నిరీక్షణ చేస్తున్నారు. బుధవారం వైద్యాధికారి 11.30 వరకు రాలేదు.

-గుగ్గిళ్ల రాజ్‌కుమార్,
యూత్ కాంగ్రెస్ నాయకుడు

ఎల్ఆర్ఎస్ ప్రక్రియలో పొరపాట్లు ఉండొద్దు

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)

ఎల్ఆర్ఎస్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. సర్వే నెంబర్-16, కంభం మధుకర్ స్థలంలో జరుగుతున్న ప్రక్రియ ఆన్లైన్ చేయు విదానాన్ని పరిశీలించారు. గిర్దావర్, ఇరిగేషన్, ఎంపీవోలు నమోదు చేసిన తదుపరి ఆన్లైన్‌లో అదనపు కలెక్టర్ పరిశీలనకు వస్తాయని, అదనపు కలెక్టర్ పరిశీలన ఆమోదం తదుపరి కలెక్టర్ ఆమోదించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. స్థలానికి నాలుగు పక్కల హద్దులు ఆన్లైన్ నమోదు చేసిన తదుపరి ఎంత మొత్తం చెల్లించాలో ధర నిర్ణయించబడుతుందని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ధర ప్రకారం చెల్లింపు చేయాల్సి ఉంటుందని, తదుపరి చెల్లింపు ప్రక్రియ జరగగానే ఆన్లైన్ ద్వారానే క్రమబద్ధీకరణ జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆర్ అండ్‌బి విశ్రాంతి భవనంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఏర్పాటును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగిలాల్, డిపిఓ నారాయణ రావు, తహసీల్దార్ నాగరాజు, ఎంపిఓ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యాదానం మహా గొప్పది

అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యాదానం మహా గొప్పదని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు బుధవారం అదనపు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లి సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయిన అభ్యర్థులు వద్ద నిరుపయోగంగా ఉన్న పుస్తకాలు గ్రంథాలయానికి వితరణ చేయాలని సూచించారు. వితరణ చేయడం వల్ల పోటీ పరీక్షలకు సన్నదం అవుతున్న నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి ఉపయోగపడతాయని తెలిపారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు, వివిధ హెూదాలలో ఉన్న వ్యక్తులు వారి వద్ద ఉన్న పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్తకాలు పేదలకు ఉపయోగానికి గ్రంథాలయాలకు ఇవ్వాలన్నారు. పుస్తకాలు గ్రంథాలయ రిజిస్టర్ లో నమోదులు చేయాలని కార్యదర్శిని ఆదేశించారు. ప్రముఖులతో విద్యార్థులకు మోటివేషనల్ తరగతులు ఏర్పాటు చేయాలన్నారు. సెమినార్స్ నిర్వహణ వల్ల అభ్యర్థుల పోటీ పరీక్షలకు ఉపయోకరంగా ఉంటుందన్నారు. గ్రామ పంచాయతీల్లో నూతన రీడింగ్ రూములు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా 12 అంశాలను కమిటీ ఆమోదించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో గ్రంథాలయ కార్యదర్శి టి శ్రీలత, డిపిఓ నారాయణ రావు, డిపిఆర్వో శ్రీనివాస్, విద్యాశాఖ సహాయ కార్యదర్శి భద్రయ్య, లైబ్రేరియన్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన





నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)

జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ బుధవారం కాటారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. యూత్ ట్రైనింగ్ కేంద్రం, కేజీబీవీ పాఠశాల, గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో పాఠాలు చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు తరచూ వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఏదేని అత్యవసర సేవలకు జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రికి తీసుకెళ్లాలన్నారు. ఆరోగ్యం బాగా లేక ఇండ్లకు వెళ్లిన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేయాలని సూచించారు. సంక్షేమ వసతి గృహల్లో సోలార్ హీటర్లు, ఆర్ఓ ప్లాంట్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. నిరుపయోగంగా ఉన్న వస్తువులను తొలగించాలని ఆదేశించారు. గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలల్లో తక్షణమే డార్మెటరి సౌకర్యం కోసం చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ డీడీని ఆదేశించారు. యూత్ ట్రైనింగ్ కేంద్రం నిర్వహణ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిరుపయోగంగా ఉన్న భవనాన్ని వినియోగంలోకి తేవాలన్నారు. వారం రోజుల్లో మరమ్మతులు నిర్వహించి ముస్తాబు చేయాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ డీడీ ఒక్క సమావేశానికి కూడా రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కేజీబివి పాఠశాల్లో చేపట్టిన మరమ్మతు పనులు పూర్తి చేయాలని అన్నారు. వంట సామాన్లు భద్రపరచే గదిని పరిశీలించారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందించాలన్నారు. నిత్యావసర సరుకులు సకాలంలో సరఫరా చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.

కాటారం ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ

ఏమ్మా మీది ఏ ఊరు ?. ఎక్కడి నుంచి వచ్చారు ?. ఏ వ్యాధితో బాధపడుతున్నారు ?. వైద్య పరీక్షలు చేయించుకున్నారా అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆరాతీశారు. బుధవారం కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేసి ఓపి రిజిస్టర్‌తో పాటు ఆసుపత్రి సేవలపై ఆరా తీశారు. రక్త పరీక్ష నిర్వహించే ల్యాబ్ పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలల్లో మొక్కలు నాటి ఆహ్లాదకరంగా తయారు చేయాలన్నారు. జలుబు, దగ్గుతో బాధపడేవారు ఎక్కువగా వస్తున్నారని ఈ రోజు 150 మంది వరకు వైద్య సేవలకు వచ్చినట్లు వైద్యాధికారులు తెలిపారు. జ్వరాలు నియంత్రణకు ఇంటింటి సర్వే చేయాలని అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. మహదేవపూర్, పలిమెల, మహాముత్తారం, మల్హర్ మండలాల్లో వైద్యుల నివాస గహాలు నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని సూచించారు. కాళేశ్వరంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి భూములు కేటాయించాల్సి ఉందన్నారు. అనంతరం బాలాజీ హాస్పిటల్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌లో తప్పనిసరిగా వైద్య సేవల ధరల పట్టిక ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధరల పట్టిక ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చామని ఎందుకు ఏర్పాటు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యాధికారులు తరచూ ప్రైవేట్ ఆసుపత్రులు తనిఖీలు చేసి నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీఓ నారాయణరావు, డీఎంహెచ్ఓ మధుసూదన్, ఆర్డీఓ మంగిలాల్, తహసీల్దార్ నాగరాజు, కళశాలల ప్రిన్సిపాల్స్, తదితరులు ఉన్నారు.

కేటీపీపీలో ఇనుప తుక్కు కుంభకోణం కేసు ఏమైనట్టు

జెన్కో ఉన్నతస్థాయి అధికారులు క్లోజ్ చేశారా ?

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం(కేటీపీపీ)లో రూ. 3కోట్ల విలువచేసే ఇనుప తుక్కు కుంభకోణం కేసు క్లోజ్ చేశారా? డబ్బులు రికవరీ చేశారా? ఏమైంది? ఈ కేసును అడ్డుకున్నది ఎవరు ? అనే సందిగ్ధం ప్రజలకు అంతు పట్టకుండా పోతోంది. జెన్కో ఉన్నత స్థాయి అధికారి ఈ కేసును పక్కదారి పట్టించి క్లోజ్ చేసినట్లు తెలుస్తోంది. సంవత్సరం నుండి ఎలాంటి చప్పుడు లేకుండా పోయింది. ఇద్దరు ముగ్గురు అధికారులను ప్రశ్నించి కేసులు నమోదు చేసి ఆ కేసును పక్కదారి పట్టించి మూసి వేసినట్లు సమాచారం. రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలన పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్ లోనే తుక్కు కుంభకోణం తొమ్మిది నెలలుగా స్తబ్దంగా ఉంది. దీని పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విచారణ అధికారులు కూడా విచారణ నివేదికను అమలు చేయకుండా నిశ్శబ్దంగా ఉండడం వెనుక మతలబేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. కేటీపీపీలో విద్యుత్తు ప్రాజెక్టుకు సంబంధించిన అత్యంత ఖరీదైన .. దాదాపు రూ.3కోట్ల విలువైన సామాగ్రి చోరీకి గురికావడం అప్పటి సీఎండీ ప్రభాకర్ రావు జెన్కో చీఫ్ విజిలెన్స్ అధికారి ముత్యంరెడ్డిని పంపించారు. అంతకుముందే విజిలెన్స్ అధికారులు విచారణ ప్రారంభించారు. కేటీపీపీలో ఏదైనా యంత్రం మరమ్మతులకు వస్తే వెంటనే తొల గించి కొత్తది అమర్చడానికి నాలుగు స్టోర్ రూముల్లో భద్రపరుస్తారు. బాయిలర్, బర్నెన్, జనరేటర్, చిమ్నీ, కూలింగ్ టవర్కు సంబంధించిన అదనపు విడి భాగాలను నిలువ ఉంచుతారు. దీన్ని ఓ. డీఈతో పాటు, ఇద్దరు ఏఈలు, జేపీఏలు, ఆర్టిజియన్లు పర్య వేక్షిస్తుంటారు. ఈ క్రమంలో 2010 నుంచి మరమ్మతులకు వచ్చి పాడైపోయిన విడిభాగాలు ఉన్నాయి. పనికిరాని స్క్రాప్ (తుక్కు)నిల్వలు విపరీతంగా పెరిగిపోయి స్టోర్‌రూములు నిండిపోయాయి. వాటిని తక్కు కింద అమ్మడానికి అప్పట్లో అధికారులు నిర్ణయించారు.

అధికారుల హస్తం..?

ఈ తుక్కును ఓ ప్రైవేటు దేశీయ కంపెనీ కొనుగోలు చేస్తుంది. ఈ క్రమంలో సదరు కంపెనీకి చెందిన ప్రతినిధులతో స్టోర్ రూంలోని కొందరు ఉద్యోగులు కుమ్మక్కై తుక్కుతో పాటు కొత్త విడిభాగాలను తీసుకె ళ్లినట్లు సమాచారం. ఎలాగూ తుక్కు వాహనమే కదా అని సెక్యూరిటీ అధికారులు తనిఖీ చేయకుండానే బయటకు పంపించారని భావిస్తున్నారు. మొత్తానికి ఈ దొంగతనంలో అధికారుల ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. ముందుగా వారితో మాట్లాడే ఓ ప్రణాళిక రూపొందించుకొని పరికరాలను తరలించారనే వాదన వినిపిస్తోంది. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా చాలా కాలం హడావిడి చేసిన అధికారులు ఆ కేసును పక్కదారి పట్టించినట్లు తెలుస్తోంది. జన్కో లో పని చేస్తున్న ఓ ఉన్నత స్థాయి అధికారి ఈ కేసును స్వయంగా డీల్ చేసి పక్కదారి పట్టించినట్లు సమాచారం. కొందరు ఏడీఈలు, ఎస్ఈలు ఉన్నతస్థాయి అధికారి హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ఉన్నతస్థాయి అధికారులు స్పందించి జన్కోలో ఇనుప తుక్కు దొంగతనం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
గురువారం ఆగస్టు 29, 2024 www.navatelangana.com

నేడు జనగామ జిల్లాలో గవర్నర్ పర్యటన



నవతెలంగాణ-జనగామ

నేడు రాష్ట్రగవర్నర్ జీష్ణుదేవ్ వర్మ జనగామ జిల్లాలో పర్యటించనున్నారు. నేడు గురువారం ఉదయం 10 గంటలకు గవర్నర్ జనగామ కలెక్ట రేట్‌కు చేరుకోనున్నారు. కలెక్టరేట్‌కు చేరుకున్న గవర్నర్‌కు కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ స్వాగతం పల కనున్నారు. అనంతరం కలెక్టరేట్‌లో ఆయాశాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను గవర్నర్ పరిశీలించి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 11గంటలనుండి 12 గంటల వరకు రాష్ట్ర, జాతీయస్థాయిలో అవార్డులు అందుకున్న కవులు, రచయితలను గవర్నర్ సన్మానించనున్నారు. అనంతరం ఆయా శాఖల జిల్లా అధికారులతో మాట్లాడుతారు. అనంతరం మధ్యాహ్నం 12:45 గంటలకు మధ్యాహ్నం భోజనం పూర్తిచేసుకుని కలెక్టరేట్ నుండి బయలుదేరి జనగామ మండలం ఓబులకేశవపూర్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం 1:30గంటలకు ఓబులకేశవపూర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో గవర్నర్ పూజలు నిర్వహించి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరంఅదేగ్రా మంలో ప్రజలతో మాట్లాడనున్నారు. తరువాత 2:10 గంటలకు భువనగిరి యాదాద్రి జిల్లా కొలనుపాక దేవాలయానికి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ గవర్నర్ పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

గవర్నర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గవర్నర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జనగామ మండలంలోని ఓబులకేశ్వపురంలో పర్యటించనున్న సందర్భంగా బుధవారం సంబంధిత అధికారులతో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటన ప్రణాళిక బద్ధంగా కొనసాగేందుకు దేవాలయంలో, ఆడిటోరియంలో పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్ వెంట జెడ్పీ సీఈఓ సరిత, పంచాయతీ అధికారిణి స్వరూప, డిఈఓ రాము, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిణి జయంతి, బిసి సంక్షేమాధికారి, తహసీల్దార్ వెంకన్న, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఒప్పంద బస్ డ్రైవర్స్, క్లీనర్లకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు



నవతెలంగాణ-జనగామ

ఆర్టీసీ హైర్ విత్ బస్సు డ్రైవర్స్ క్లీనర్లకు ప్రభుత్వం గుర్తింపుకార్డులు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆర్టీసీ హైర్ విత్ బస్సు డ్రైవర్స్, క్లీనర్స్ జనగామడిపో యూనియన్ (సీఐటీయూ)సమావేశం యూనియన్ అధ్యక్షులు బోనగిరి బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డిపో యూనియన్ గౌరవ అధ్యక్షులు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ రవాణరంగంలో నూతన వరవడి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఆర్టీసీ రవాణారంగంలో పనిచేస్తున్నటువంటి అద్దె బస్సు డ్రైవర్లు, క్లీనర్ల సమస్యలను కూడా ప్రభుత్వం సదుద్దేశంతో ఆలోచించి వారికి మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గుర్తింపుకార్డులు ఇవ్వాలని, కనీస వేతనాలు అమలయ్యే విధంగా చూడాలన్నారు. ఆర్టీసీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా ఇన్సూరెన్స్, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉచిత బస్సు ప్రయాణం అత్యధికంగా మహిళలు ప్రయాణించే పల్లె వెలుగు బస్సులు నడిపేది వీరేనని వీరికి అదనంగా పని భారం పెరిగిందని పేర్కొన్నారు. ఆర్టీసీ హైర్ విత్ బస్సు డ్రైవర్స్ క్లీనర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.

సీఐటీయూ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఇటీవల ఎన్నికైన రాపర్తి రాజు మొదటిసారిగా ఆర్టీసీ హైర్ విత్ డ్రైవర్స్ క్లీనర్స్ సమావేశంకు హాజరుకాగా డ్రైవర్లు, క్లీనర్లు పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. వారి అభిమానానికి రాపర్తి రాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ హైర్‌విత్ బస్సు డ్రైవర్స్, క్లీనర్స్ జనగామ డిపో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజు, యూనియన్ ఆఫీస్ బేరర్స్ దామెర వెంకటేశ్వర్లు, బాల్నే రమేష్, దయాకర్‌రెడ్డి, సురేష్ వెంకట్‌రెడ్డి, ప్రశాంత్, రమేష్, యాకూబ్, నరసింహ, సాయి, శ్రీకాంత్, ప్రసాద్, నాయకులు సురేష్, వినయ్, చిట్టిబాబు వీరితోపాటు డ్రైవర్లు క్లీనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సర్వమతాలను సమానంగా గౌరవించాలి

- స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ జి.వేణు



నవతెలంగాణ-స్టేషన్‌ఘపూర్

సర్వమతాలను సమానంగా గౌరవించాలని స్టేషన్‌ఘన్ పూర్ సీఐ జి.వేణు అన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో హిందూ, ముస్లీం, క్రైస్తవ మతపెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐమాట్లాడుతూ అన్ని మతాలకు నిలయం భారతదేశమని అన్నారు. ప్రతీ ఒక్కరు అన్ని మతాలను గౌరవిస్తూ వారి సాంప్రదాయ పద్ధతుల్లో పండుగలు శాంతియుత వాతావరణంలో, నిబంధనలకు లోబడి నిర్వహించుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహిస్తూ ప్రశాంత వాతావరణంలో వినాయక చవితివేడుకలు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మతపెద్దలు రహమతుల్లా, మహమ్మద్‌సమీర్, దస్తగిరి, మసూక్, పాస్టర్లు తాటికొండ బాలస్వామి, దేవవరం, సింగపురం రాజు, సింగపురం నాగయ్య, జీడిరమేష్, మొగుదుంపురం కిషోర్, తాటికొండ వెంకటస్వామి, సత్య నారాయణరెడ్డి, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయించుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-లింగాలఘణపురం

రైతురుణ మాఫీకి సంబంధించి నేటి నుండి రుణమాఫీలోపేరు ఉండి, రేషన్ కార్డులేని వారికి ఫ్యామిలీ నిర్ధారణ చేయించుకోవాలని ఏఓ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని బండ్లగూడెం రైతు రుణమాఫీకి సంబంధించిన కుటుంబ సభ్యులనిర్ధారణ చేస్తున్నామన్నారు. ఈనెల 28 నుండి సెప్టెంబర్ 5వ తేదీ వరకు గ్రామాల్లో ఫ్యామిలీ నమోదు కార్యక్రమం చేపడతామన్నారు. 28న బండ్లగూడెం, 29 లింగాలగణపురం, 30న గుమ్మడవెల్లి, నెల్లుట్ల,సెప్టెంబర్ 2న జీడికల్, రామచంద్రగూడెం, 3న సిరిపురం, కళ్లెం, మాణిక్యపురం, నాగారం, 4న కుందారం, కిష్టగూడెం, చీటూరు, 5న వడిచర్ల, నేలపోగుల, వనపర్తి గ్రామాల్లో ఉదయం 10గంటల నుండి సాయంత్రం వరకు నమోదు చేయించడం జరుగుతుందన్నారు. దీని కొరకు ఇప్పటి వరకు మండలం మొత్తం మీద 368 మంది రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో ప్రభుత్వం ఇవ్వడం జరిగినది. వీరం దరిని వారి గ్రామాలకు అధికారులు వెళ్లి, ఫ్యామిలీ నిర్ధారణను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయడం జరుగుతుందని రైతులు ఫ్యామిలీ ధృవీకరణ దరఖాస్తు, కుటుంబ సభ్యులఆధార్ పత్రాలను సమర్పించవలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈఓలు స్పందన, శ్రీనివాస్, వెన్నెల, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉండేలా చర్యలు

- రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వ ఉద్యోగాల కోసం విద్యార్థులు పోటీ పడుచున్నారని, గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థుల కోసం గ్రంథాల యాల్లో పోటీ పరీక్షల పుస్తకాలను అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపడతమని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ అన్నారు. బుధవారం పాలకుర్తి గ్రంథాలయాన్ని సందర్శించి పరిశీలించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ గ్రంథాలయానికి పాటకు కుల సంఖ్య నిత్యం పెరుగుతుండడంతో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. అన్ని రకాల పోటీ పరీక్షల పుస్తకాలను గ్రంథాలయాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. గ్రంథలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సుధీర్ కుమార్, శ్రవణ్ కుమార్, రామచందర్, కమ్మగాని శ్రవణ్, దామోదర్, నరేష్, ఉపేందర్, వినయ్ పాల్గొన్నారు.

అమరవీరుల పోరాట ఫలితమే నేటి ఉచిత విద్యుత్







- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి
- అమరవీరుల త్యాగాలు వృథా కావు
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ

బషీర్‌బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల త్యాగఫలితమే నేడు రైతులకు ప్రజలకు ఉచిత కరెంటు అందుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కన కా రెడ్డి అన్నారు. 2000లో విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) నిర్వహించిన పోరాటంలో బషీర్‌బాగ్‌లో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వాములకు బుధవారం సీపీఐ(ఎం) జనగామజిల్లా కార్యాలయంలో నివాళులర్పించారు. అనంతరం బూడిద గోపి అధ్యక్షతన జరిగిన విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభలో జిల్లా కార్యదర్శి కనకారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచబ్యాంకు విధానాల అమల్లో భాగంగా రాష్ట్ర విద్యుత్తును ప్రైవేటీకరణ చేయడంకోసం ప్రయత్నం చేశారన్నారు. ఆ ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు విద్యుత్ ప్రైవే టీకరణ ఆపాలని రైతులకు, పేదలకు ఉచితవిద్యుత్తు ఇవ్వాలని సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఆరునెలల పాటు వివిధ రూపాల్లో నిరసన, ధర్నా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేషమైన మద్దతు లభించిందన్నారు. ప్రభుత్వం ప్రజలు చేస్తున్న ఆందోళన పట్టించుకోకుండా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ముందుకెళ్లడానికి ప్రయత్నం చేయగా వామపక్ష పార్టీలు 2000 ఆగస్టు 28న ఛలోఅసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు.

శాంతియుతంగా బషీర్బాగ్ చౌరస్తా వద్ద నిరసన చేపడుతున్న వామపక్షపార్టీల కార్యకర్తలు ప్రజలపై చంద్రబాబు ప్రభుత్వం పాశవికంగా కాల్పులు జరిపించడంతో కామ్రేడ్ రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ పోరాటంలో అమరులయ్యారన్నారు. అనేక మందికి గాయాలపాలుకాగా వేలాది మీద చంద్రబాబు ప్రభుత్వం కేసులు పెట్టించారని తెలిపారు. ఈపోరాట ఫలితంగా ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ ప్రైవేటీకరణను నిలిపివేసిందని పేర్కొన్నారు.

అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంటు ఇచ్చేందుకు చర్యలు తీసుకుందన్నారు. దాంతోపాటు విద్యుత్ ప్రైవేట్ నిలిపివేసినారని తెలిపారు. ప్రస్తుతం పేద ప్రజలకు ఇండ్లలోకి కూడా ఉచిత కరెంటు ఇవ్వడం జరుగుతుందన్నారు. సీపీఐ(ఎం) విద్యుత్ పోరాట ఫలితంగానే ఇది సాధ్యమైందన్నారు. సంస్కరణలు కూడా అమలు చేయడంలో ఆనాటి ప్రభుత్వం వెనుకడుగు వేసింది అన్నారు. కానీ నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విద్యుత్తును మొత్తం అంబానీఆదానికి అప్పజెప్పి దేశాన్ని, రాష్ట్రాన్ని అంధకారం చేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణ జరిగితే దేశంలో రైతులకు, ప్రజలకు విద్యుత్తు పూర్తిస్థాయిలో అందుదన్నారు. ఉద్యోగస్తులకు ఉద్యోగ భరోసా ఉండదన్నారు. కొత్తవారికి ఉద్యోగ అవకాశాలు లేకుండా పోతాయి అన్నారు.

బిజెపి చేస్తున్న బొగ్గు గనుల ప్రైవేటు ఈకరణను రాష్ట్రంలో అధికారంలోఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకొని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విద్యుత్ లోటు రాకుండా చూడాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని కనకా రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందునాయక్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, మంగ బీరయ్య, పల్లెల లలిత, కొండ వరలక్ష్మి, పంతం సాయికుమార్, గాజుల నాగరాజు, కర్రే రాములు, అజ్మీర సురేష్ నాయక్, తుటి దేవదానం, కాకర్ల రమేష్, గట్టయ్య, చింత కింది లక్ష్మిలు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో...

బషీర్బాగ్ కరెంటు ఉద్యమ అమరవీరుల సంస్మరణ సందర్భంగా బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ని వాళు లర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి , మాజీ ఎమ్మెల్యే సిహెచ్. రాజారెడ్డి మాట్లాడుతూ నాటి కరెంట్ అమరవీరుల పోరాటపటిమ, నేటి ప్రజా సమస్యల పరిష్కారానికి స్ఫూర్తి కావలన్నారు. 2000 ఆగస్టు28న నాటి ప్రభుత్వహాయంలో కరెంటు కష్టాలు, చార్జీల పెంపుదల కు వ్యతిరేకంగా, కమ్యూనిస్టుపార్టీలు జరిపిన వీరోచిత పోరాటంలో ముగ్గురు కమ్యూనిస్టు యువకిశోరాలు పోలీస్ కాల్పుల్లో కామ్రేడ్ బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణలు అమరులయ్యారన్నారు. బషీర్‌బాగ్ పోరాట స్ఫూర్తితో నేడు ప్రజా ఉద్యమాలను చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోప్పరి సోమయ్య, రాష్ట్ర సమితి సభ్యులు అనిల్, జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగళంపల్లి జనార్ధన్, జిల్లా సమితి సభ్యులు పైసరాములు, గొలనుకొండ నాగరాజు, ప్రభాకర్, తిప్పారపు తులసి తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి రూరల్ : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తీసుకు వస్తున్న విద్యుత్ ప్రైవేటీకరణ చట్టానికి వ్యతిరేకంగా విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు అన్నారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూనియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అధ్యక్షత వహించగా రాజు పాల్గొని మాట్లాడుతూ ప్రజా అవసరాల కోసం విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం సొంత భూములను నిర్మాణం కోసం ఇస్తే బాధిత రైతుల కుటుంబాలఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఏళ్లకు ఏళ్లు గడిచిన బాధిత కుటుంబంలో ఉద్యోగం ఇవ్వలేదన్నారు. నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాల ఇంట్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. ఆనాడు కమ్యూనిస్టు పార్టి నాయకత్వంలో ఉద్యమాలు చేయ వల్లనే ఆస్తులు కాపాడడం. జరిగింది అన్నారు .

ధరలు పెరగకుండ ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు సంస్థలకు అమ్మకుండ ఆనాటి విద్యుత్ పోరాటస్ఫూర్తితో తిరిగి ఉద్యమాన్ని నిర్మించవలసిన అవసరం నేడు ఉందన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణ ఆగిపోయింది అంటే నేటికీ ఉచిత విద్యుత్తు అమరవీరుల పోరాట ఫలితమేనని అన్నారు. ప్రజల పెట్టుబడి కార్మికుల శ్రమతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలను కారు చౌకగా కొనుగోలు చేయడానికి కీలకమైన రంగాన్ని అంబానీలకు అప్పగించడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు . అత్యంత కీలకమైన విద్యుత్తు రంగం దేశమంతటా ప్రైవేటు వ్యక్తుల సొంత ఆస్తిగా మారిపోతే మొత్తం దేశ ప్రజల భవిష్యత్తు అందాకారంగా మారిపోతుందన్నారు. విద్యుత్తు అమరవీరుల స్ఫూర్తితో ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జి.అమతారెడ్డి, బి.రామ్మూర్తి, పి. వెంకటరమణ, ఏం.యాకన్న తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన విద్యుత్ అమరవీరులకు సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించి చిత్రపటానికి పూలమాలనేసి జోహార్ విద్యుత్ అమరవీరులకు జోహార్ అనే నినాదాలు చేశారు. ప్రైవేటు కరుణించొద్దని డిమాండ్ చేస్తూ ఆనాడు వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాటం చేశామన్నారు. ఆనా టి పోరాటం విద్యుత్ అమరవీరుల రైతులకు ఉచిత విద్యు త్ పేదలకు క్రాఫ్ట్ పాలకులు ఇస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల జాబితాలను విద్యుత్‌ను లాక్కుని సంస్కరణ తీసుకువచ్చిందని తెలిపారు. విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు గుండె బోయిన రాజు, కాట సుధాకర్, నక్క యాకయ్య, వడ్లకొండ సుధాకర్, నల్లతీగల శీను, గంగరాజు ,వేల్పుల రవి, రామన్న అజయ్, ఎండి శివసోద్దిన్, వడ్లకొండ రాజు, నీరెడ్డి, కొమరన్న, దుద్దుల రాజు, వేల్పుల సంపతి, వేల్పుల చిన్న రాములు, పులి గిల్ల నాగరాజు సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.







స్టేషన్‌ఘన్‌పూర్ : విద్యుత్ అమరవీరుల పోరాట ఫలితమే ఉచిత విద్యుత్తు అని, విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్ పిలుపునిచ్చారు. విద్యుత్ అమరవీరుల 24వ సంస్మరణ సభను సిపిఎం గ్రామకమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో నిర్వహించారు. విద్యుత్తు అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో నాటి ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం చంద్రబాబు ప్రభుత్వం ప్రజలపై అధిక విద్యుత్తు చార్జీలు మోపి కరెంటుకోతలతో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తే, రైతులు ఆత్మహ త్య చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు నాడు విద్యుత్ బిల్లుల పెంపును వ్యతిరేకిస్తూ సిపిఎం, ఇతర వామపక్షా లతో కలిసి ప్రజలు పెద్ద ఎత్తున బషీర్ బాగ్ చౌరస్తాలో శాంతియుతంగా నిరసన తెలుపుచుండగా, నాటి చంద్రబాబు ప్రభుత్వం పోలీస్ కాల్పులు జరిపించి రామక్రిష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి బాల స్వామి అమాయక ప్రాణాలను బలి తీసుకుంద న్నారు. వేలాదిమంది వామపక్ష శ్రేణులు గాయపడ్డారని అన్నారు. ప్రాణాలకు తెగించి ప్రజలు లెక్కచేయకుండా నిరస నను కొనసాగించారని అన్నారు. బషీర్ బాగ్ విద్యుత్ పోరా టం మూలంగా 2004లో చంద్రబాబు ప్రభుత్వం గద్దె దిగిందని అన్నారు. 2004లో అధికారంలోకి వచ్చిన వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా ఉచిత విద్యుత్తు పథకం తీసుకొచ్చారని, నాటి విద్యుత్ పోరాట ఫలితంగానే ఆ పథకం రూపు దాల్చిందని, నాటి స్ఫూర్తితో ప్రజలు ముందుకెళ్లాలని కోరారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై నేటికీ నిరంతర పోరా టం చేస్తూనే ఉందని అన్నారు. విద్యుత్ అమరవీరుల ఆశ యాలను సాధిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వైద రాములమ్మ, మంద మహేందర్, శాఖ కార్యదర్శులు వంగపండ్ల సోమయ్య, పొలాసు కిష్టయ్య, పార్టీ సభ్యులు మందపురం అంజయ్య, పొలాసు సాంబయ్య, పిట్టల శ్రీనివాస్, నెలమంచ రాంరెడ్డి, కుమ్మం రాజు, కొలిపాక అశోక్, చట్ల యాకయ్య, పొలాసు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండల కేంద్రంలో బుధవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ ఆనాటి విద్యుత్ చార్జీల ధారాలపై సిపిఎం ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో కరెంట్ చార్జీలు తగ్గించాలని హైదరాబాద్ బషీర్బాగులో పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్న సందర్భంలో బాలస్వామి రామకృష్ణ విష్ణువర్ధన్ గారలు ఆ పోరాటంలో తుపాకి తూటాలకు బలై అమరులైనారన్నారు ఆనాటి పోరాట ఫలితంగానే ఈరోజు రైతులకు ప్రజలకు ఉచిత కరెంటు వస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రామగుండం అశోక్ తాడూ వెంకటప్ప పొన్నాల రాజవ్వ బడంగల్ బలరాములు కంత్రి ఐలయ్య సులోచన కుమ్మరి గున్నమ్మ కామిని మాధవి అమ్రాజు లక్ష్మి మాచర్ల జయవ హమ్రాజు రామ తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలి

సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్

రూ.2 లక్షల వరకు రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని ఎన్నికల సందర్భంగా వాగ్దానంచేసి అమలులో అనేక నిబంధనలను విధించి రైతుల సంఖ్య కుదింపు చేయడం సరికాదని, షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ శంకరయ్యకు అందజేశారు. అనంతరం గుండెబోయిన రాజు అధ్యక్షుడు జరిగిన సమావేశంలో అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు రోజుకో ప్రకటన చేయడంతో రైతుల్లో గందరగోళం నెలకొందని. తుది విడత గడువు ప్రకటించి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు 22 లక్షల రైతు ఖాతాలను రూ.17,933 కోట్లు జమ చేసినట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. ఎన్నికలు నాడు ఏకకాలంలో రూ.2 లక్షలు వరకు రైతు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి ఆచరణలో అనేక గొర్రెలు పెట్టి రైతు రుణమాఫీ 40 శాతం కూడా పూర్తి చేయలేదన్నారు. రాష్ట్రంలో లక్షల రైతులు అనర్హులుగా ఉంటే కేవలం కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని అన్నారు. తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలో రైతులందరూ ఏకం చేసి ధర్నాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండె బోయిన రాజు, కాట సుధాకర్, నక్క యాకయ్య, వడ్లకొండ సుధాకర్, నల్లతీగల శీను, గంగరాజు ,వేల్పుల రవి, రామన్న, అజయ్, ఎండి శివసోద్దిన్, వడ్లకొండ రాజు, నీరెడ్డి, కొమరన్న, దుద్దుల రాజు, వేల్పుల సంపతి, వేల్పుల చిన్న రాములు, పులి గిల్ల నాగరాజు సిపిఎం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-పాలకుర్తి

సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు ఎఈ సిద్ధార్థ్ రెడ్డి, డి.ఉషారాణిలు సూచించారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని గూడూరు గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పదిమంది విద్యార్థినిల నుండి రక్త నమోనాలను సేకరించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ్ రెడ్డి, ఉషారాణి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల్లో భాగంగా మలేరియా, డెంగ్యూ, విష జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని తెలిపారు. విషజ్వరాలను అరికట్టేందుకు ప్రతి విద్యార్థిని పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక చౌహన్, సిహెచ్ఓ రమణమ్మ, పి హెచ్ ఎన్ లిల్లీ డేబోరా, ఏఎన్ఎం యు. శోభారాణి, హెచ్ ఎస్ పి శిరోమణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

- పాలకుర్తి తహశీల్దార్ పీ.శ్రీనివాస్



నవతెలంగాణ-పాలకుర్తి

ఓటర్లను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహిం చాలని తహశీల్దార్ పి.శ్రీనివాస్ బీఎల్ఓలకు సూచించారు. బుధవారం చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో 18ఏళ్లు ఉన్న ప్రతి ఒక్కరిని నూతన ఓటరుగా నమోదు చేయాలని, చనిపోయిన వారి పేర్లను ఓటరు జాబితా నుండి తొలగించాలని సూచించారు. వలసలు వెళ్లిన వారిని గుర్తించాలన్నారు. ఒకే కుటుంబంలో ఉన్న ఓటర్లను ఒకే బూత్‌లో ఉండే విధంగా సర్వేలో పొందుపరచాలన్నారు. అనంతరం బమ్మెరలోని కేంద్రాన్ని సందర్శించి భోజనాన్ని పరిశీలించారు. గూడూరు గిరిజన గురుకుల బాలికల పాఠశాలలు సందర్శించి రికార్డులను పరిశీలించారు. భోజనంగురించి విద్యార్థినీలను తెలుసుకుని వారితో కలిసి భోజనం చేసి మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్, ప్రిన్సిపాల్ రేణుకచౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రానికి చెందిన యువకుడు జోగు శ్రీకాంత్ (25) పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపారు. స్మార్ట్‌ఫోన్‌లో సమయం వృథా చేస్తున్నావని మందలించినందుకు మనస్తాపం చెంది ఇంట్లోని పురుగుల మందుసేవించి కింద పడిపోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జనగామ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి తండ్రి జోగు మైసయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

21 కిలోల గంజాయి స్వాధీనం, ఇద్దరు అరెస్ట్ : సీఐ దేవేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ టౌన్ రైల్వేస్టేషన్ సమీపంలో టౌన్ ఎస్ఐ విజయ్ సిబ్బందితో కలిసి బుధవారం పెట్రోలింగ్ నిర్వహించారు. లయన్స్ క్లబ్ వద్ద ఇద్దరు గంజాయి నేరస్తులను పట్టుకొని వారి నుంచి 21.8 ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు సీఐ దేవేందర్ తెలిపారు. బొంబాయికి చెందిన పప్పు కుమార్, హీనా హుస్సేన్ అన్సారి ఇద్దరిని అరెస్ట్ చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద రెండు బ్యాగుల్లో 13 ప్యాకెట్స్‌లో ఉన్న 21.8కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్ట్ చేయగా మరో ఇద్దరు రాము, రహీం పరారీలో ఉన్నట్టు సీఐ తెలిపారు.

గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

మండపాల నిర్వహణకు పోలీసుల అనుమతి తప్పనిసరి : మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

'గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి. గణేష్ మండపాల నిర్వహణకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలి. మహబూబాబాద్ జిల్లా పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్‌శాఖ తరపున గణేష్ నవరాత్రి మండపాల నిర్వాహకులకు సూచనలు, సలహాలు ఇస్తున్నాం.' అని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ వివరించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహించ గణేష్ ఉత్సవాల సందర్భంగా ఆయన నవతెలంగాణతో ముచ్చటించారు. వివరాలు ఆయన మాటల్లోనే...



నవతెలంగాణ-మహబూబాబాద్

గణేష్ మండపాల నిర్వాహకులు అనుమతుల కోసం ముందుగా నిర్వాహకులు గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలిస్‌శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలిస్ ప్రోటోకాల్ వెబ్సైట్ https://policeportal.tspolice.gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్‌లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. విద్యుత్‌శాఖ అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ జరుగకుండా నాణ్యమైన వైరును ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో సహా ఫ్లెక్సీలు మండపంలో ఏర్పాటు చేయాలి. వద్దులు, చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్ద కాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలి. మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డీజే ఏర్పాటు చేయరాదు. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో నాణ్యమైన షెడ్ ఏర్పాటు చేయాలి. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండేలా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే ప్రజల సందర్శనను దష్టిలో ఉంచుకుని మండపాల్లో క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే ముందు జాగ్రత్తలోభాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీరు ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకరమైన నత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటం పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి. పోలిస్ అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో రాసి సంతకం చేస్తారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు గాని, వ్యక్తులు గానీ కనిపిస్తే తక్షణమే డయల్ 100కు గానీ, స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు.

బయ్యారంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

నవతెలంగాణ-బయ్యారం

మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. మండలంలోని గంధంపల్లి, కొత్తపేటలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో కొల్లిపాక సురేష్ కుమార్తె ఓణీల ఫంక్షన్ లో పాల్గొన్నారు. ఇటీవల మరణించిన అజ్మీర భవాని పిల్లలు నరేష్, మోహన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల కాలంలో మరణించిన చిర్ర సాంబయ్య కుటుంబాన్ని, అనారోగ్య బారిన పడిన బానోతు లక్ష్మాను, ఇటీవల కంటి శాస్త్ర చికిత్స చేయించుకున్న తీగల వెంకటయ్యను పరామర్శించారు. సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసలయ్య, కొత్తపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారు పోతుల రామ్మూర్తి, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, పుల్లూరి బాల రాజు, బొమ్మకంటి రాంబాబు, దనసరి భద్రయ్య, రామయ్య, సతీష్, సాయి పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో 61 కళ్యాణలక్ష్మి, 30 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అందజేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటి పాఠశాలకు ప్రహరీ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. బయ్యారం పెద్దచెరువు తూముల వద్ద ప్రతేక పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. వర్షాలు పడే అవకాశం తక్కువగా ఉన్నం దున మండలంలో దిగువ స్థాయి పొలాలకు నీరందే విధంగా చూడాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. కోటగడ్డ గ్రామం నుండి కొత్తపేట వస్తున్న మార్గమధ్యలో ఉన్న ప్రధాన పంట కాలువలో జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ఎన్నికల కోఆర్డినేటర్ గుగులోతు కిషన్ నాయక్ సొంత ఖర్చులతో గోనె సంచులను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు గోనెసంచులు వాడాలని ప్లాస్టిక్‌ను నిషేధించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, మాజీ ఎంపీటీసీ సనప సోమేష్, మోహన్, మాజీ సర్పంచ్ పోలేబోయిన వెంకటేశ్వర్లు, బాబా, నాయకులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, రాసమళ్ళ నాగేశ్వరావు, తమ్మిశెట్టి వెంకటపతి, చల్లా సురేష్, మంగీలాల్, రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





ఐకేపీ వీవోఏలకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలి

- కలెక్టర్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు ఐకేపీ వీవోఏలకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, వారి సమస్యలు పరిష్కరించాలని ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం(సీఐటీయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నీలం కష్ణవేణి, చింతా మౌనిక, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక రైల్వే బ్రిడ్జి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 20ఏండ్లుగా గ్రామాలలో మహిళా అభ్యున్నతికి, మహిళా స్వయంసేవక సంఘాలు ఏర్పాటు చేసి రుణాలు ఇప్పిస్తున్న వీఓల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు. డ్వాక్రా మహిళా సంఘాల పనులే కాకుండా ప్రభుత్వం చేపడుతున్న అన్ని రకాల సంక్షేమ పథకాలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర వహిస్తున్నారని తెలిపారు. కానీ, వారికి తక్కువ గౌరవ వేతనం ఇవ్వడంతో కుటుంబ పోషనకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, వీఓలేలకు కనీసం రూ.10 లక్షల సాధారణ బీమా సౌకర్యం, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సెర్ప్ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, జీఓ-58ని సవరించాలని, వీఓలకు రెన్యువల్ పద్ధతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామ సంఘానికి లాప్‌టాప్, నెట్ సౌకర్యం కల్పించాలని, గ్రామ సంఘానికి పక్కా భవనాలు నిర్మించాలని అన్నారు. అర్హులైన వారిని సీసీలుగా పదోన్నతి కల్పించాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీఓఏల సంఘం రాష్ట్ర నాయకుడు వెలిశాల సుధాకర్, జిల్లా కోశాధికారి ఆకుల వసంత, ఉపాధ్యక్షులు హనుమంతు, భూక్యా నెహ్రూ, అనిత, శ్రీలత, శారద, రాధిక, సతీష్, మురళి, లలిత, లక్ష్మి, శ్రీను, ఇందిరా, వీరన్న, దివ్య, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



గీత దాటితే చర్యలు తీసుకుంటాం

- మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి

నవతెలంగాణ -మరిపెడ

మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో జాతీయ రహదారిపై ఇరువైపులా దుకాణదారులు గీత దాటితే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి అన్నారు. బుధవారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని జాతీయ రహదారిపై విరువైపులా ఉన్న తోపుడు బండ్లు చిల్లర దుకాణాలను సీఐ రాజకుమార్‌గౌడ్, ఎస్సై సతీష్‌గౌడ్‌లతో కలిసి మున్సిపల్ కార్మికులతో తొలగించారు. గీత దాటి ముందుకు రావద్దని పలు దుకాణాల ముందు మార్కింగ్ గీశారు. ఖమ్మం వరంగల్ వెళ్లే జాతీయ ప్రధాన రహదారి కావడంతో రోడ్డుపై ఆటంకంగా ఉన్న షాపులను తొలగిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. పలు ఆటో స్టాండ్లను అక్కడినుండి వేరే ప్రాంతాల్లో పెట్టుకోవాలని సూచించారు. బస్టాండు సమీపాన రెండువైపులా బస్సులు తిరగడానికి ఆటంకంగా ఉన్న తోపుడుబండ్లను అక్కడినుండి తొలగించారు. వేరే ప్రాంతంలో పెట్టుకోవాలని ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బంది కలగొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కే అఫ్జల్, మున్సిపాలిటీ మేనేజర్ సంపత్ కుమార్, మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్లు అధ్యక్షులు గుర్రాలరాములు, అధికారులు హెల్త్ ఇన్‌స్పెక్టర్ వీరన్న, రాధిక, ఏకలవ్య, పాషా, పోలిస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



దొర్లిన తప్పలను సవరించాలి

కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య

నవతెలంగాణ-మరిపెడ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన పేరుతో 6 గ్యారెంటీల అమలు కోసం జనవరి నెలలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ చేపట్టిందని, ఈ దరఖాస్తులలో అనేక తప్పులు దొర్లినట్లు వెలుగులోకి వస్తున్నాయని, వీటినిసవరించాలని కేవీపీఎస్ మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య కోరారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు ప్రజాపాలన దరఖాస్తుల లబ్ధిదారులతో కలిసి జిన్నా లచ్చయ్య మాట్లాడారు. ప్రజల నుండి వేలాది దరఖాస్తులను ప్రభుత్వం తీసుకుందన్నారు. ఆన్లైన్ చేసే సందర్భంలో డేటా ఆపరేటర్లు, దరఖాస్తుదారులు ఫారం సక్రమంగా నింపకపోవడంతో తప్పులు దొర్లినట్లు తెలిపారు. దీంతో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వర్తించక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరుగుతున్నారని అన్నారు. గహజ్యోతి పథకంలో 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇస్తున్నప్పటికీ అది పేదవాడికి వర్తించడం లేదని అన్నారు. మహాలక్ష్మి పథకంలోనూ గ్యాస్ సబ్సిడీలు అందడం లేదని అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాధితులకు ప్రత్యేక కౌంటర్ పెట్టినా సర్వర్ పనిచేయకపోవడం, అధికారి అందుబాటులో లేకపోవడంతో సమస్యలు పరిష్కారం కావట్లేదని తెలిపారు. వచ్చిన దరఖాస్తులలో ఉన్న లోపాలను పూర్తిస్థాయిలో సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు వాంకుడోత్ సాలి, వాంకుడోత్ చౌలి, వాంకుడోత్ శాంతి, బానోతు మగ్ని, లావుడ్యా పద్మ తదితరులు ఉన్నారు.





ఉద్యోగుల ధర్నాతో బోసిపోయిన ఎమ్మార్సీ కార్యాలయం

నవతెలంగాణ-కొత్తగూడ

సమగ్ర శిక్షా అభియాన్‌లో పని చేస్తున్న ఉద్యుగులు తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, అంతవరకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో ర్యాలీ, నిరవదిక సమ్మె చేపట్టారు. దింతో ఆ విభాగంలో పనిచేస్తున్న సీఆర్పీలు, ఐఈఆర్పీ, ఎంఐఎస్, సీఓ మెసెంజర్స్ అందరు ధర్నాకు వెళ్లారు. దీంతో బుధవారం కొత్తగూడ మండల విద్యావనరుల కేంద్రం తెరుచుకోలేదు. విద్యా శాఖలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సేవలు కీలకం అని, వారి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు నెళ్లుట్ల భాస్కర్ సంపూర్ణ మద్దతు ప్రకటించినటు ఎస్-ఎస్ఏ ఉద్యోగులు తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

తొర్రూరు డీఎస్పీ వి సురేష్



నవతెలంగాణ-తొర్రూరు

పండుగలను కులాలకు, మతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తొర్రూరు డిఎస్పి వి సురేష్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో తొర్రుర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ పెద్దలు, మత పెద్దలు, నాయకులతో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించి డీఎస్పీ మాట్లాడారు. ప్రజాక్షేమాన్ని దష్టిలో ఉంచుకొని రాబోయే గణేష్ ఉత్సవాలు మరియు మిలాద్-ఉన్-నబీ పండగల దృష్టాయ తొర్రూర్ సర్కిల్ తొర్రుర్, దంతాలపల్లి, నెల్లికుదురు పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ పెద్దలు, మతపెద్దలు, నాయకులతో శాంతి సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వదంతులు నమ్మవద్దని, తప్పుడు పోస్టులు పెట్టినా, తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ జగదీష్, ఎస్సైలు జీ ఉపేందర్, రాంజీనాయక్, నెల్లికుదురు ఎస్ఐ రమేష్‌బాబు, దంతాలపల్లి ఎస్ఐ పిల్లల రాజు, నర్సింహులపేట ఎస్ఐ సురేష్, స్థానిక అన్ని మతాల మతపెద్దలు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనంను ఎంపీడీఓ తనిఖీ



నవతెలంగాణ- దంతాలపల్లి

మండల కేంద్రంలోని బీరీ శెట్టిగూడెం యూపీఎస్ పాఠశాలలో వి ద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో వివేక్రం బుధ వారం తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అం దిస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం తప్పకుండా విద్యార్థులకు అందించాలన్నారు. పౌష్టికాహార పదార్థాలతోపాటు వంటకాలను రుచి కరంగా ఉండాలని సూచించారు. మధ్యాహ్న భోజనం చేసి నాణ్యతను పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు. ఎంపీఓ అప్సర్ పాషా, ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత'



నవతెలంగాణ-పెద్దవంగర

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జన వికాస సెంటర్ మేనేజర్ రమ అన్నారు. బుధవారం మండలంలోని పెద్దవంగర, ఉప్పెర గూడెం, అవుతాపురం, చిట్యాల గ్రామాల్లోని జన వికాస సభ్యులకు మొ క్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాతా వరణ సమతుల్యత దెబ్బతినడంతో ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తు న్నట్టు తెలిపారు. మంచి ప్రకృతిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మొక్కల పెంపకాన్ని ఉద్యమంగా చేపట్టా లని, నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సెంటర్ మెయిన్ కోఆర్డినేటర్ మద్దెల రమ, శైలజ, శోభ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం పున్‌ప్రతిష్టకు కలిసి రావాలి



నవతెలంగాణ-గార్ల

శ్రీ వేట వేంకటేశ్వరస్వామి ఆలయం లో ధ్వజస్తంభం పునర్నిర్మాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి మండల ప్రజలు కలిసి రావాలని దేవాలయం కు కోటి రూపాయలు విరాళాలు అందించిన దాత, యూఎస్ ఏ ఎన్ఆర్ఐ పులి ప్రమీలరెడ్డి కోరారు. స్దానిక వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రమీలరెడ్డి మాట్లా డారు. ఆలయ అభివద్ధికి విరాళాలు అందించి తన వంతు సహకారం అందిస్తున్నానని, ఆరోగ్యం సహకరించకపోయిన ధ్వజస్తంభం పునర్ని ర్మాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి అమెరికా నుండి వచ్చినట్టు తెలిపారు. కొందరు సహకరించకపోవడం విచారకరమని వాపోయారు. రాజకీ యాలకు తావు లేకుండా ధ్వజస్తంభం పునర్ ప్రతిష్ఠ నిర్మాణానికి పార్టీలకతీతంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్



నవతెలంగాణ-తొర్రూరు

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ చేశారు. ప్రస్తుత సీజనల్ వ్యాధుల పట్ల డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాప్తి చెందుతున్న ధృష్ట్యా కేసుల వివరాలపై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంకను అడిగి తెలుసుకుని రిజిస్టర్లను పరిశీలించారు. ఆయా వార్డుల్లో తిరుగుతూ రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రజలు వైరల్ ఫీవర్ ని డెంగ్యూగా భావించి ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డెంగ్యూను ఎన్ఎస్ఓ పరీక్ష ద్వారా మాత్రమే నిర్ధారణ చేస్తారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జనరల్ మందులతో పాటు 24 గంటలు డాక్టర్స్ అందుబాటులో ఉంటారని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసి తొర్రూరుకు సంబంధించిన డంపింగ్ యార్డ్‌కు పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వినోద్, హెల్త్ అసిస్టెంట్ రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : వైద్యాధికారి

నవతెలంగాణ- దంతాలపల్లి

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి సూచించారు. బుధవారం దాట్ల గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 65 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వైద్యాధికారి చైతన్య మాట్లాడుతూ ఎవరికైనా దగ్గు,జలుబు,దమ్ము జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వివేక్రం, ఎంపీఓ అప్సర్ పాష, ఆశాలు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి : ఎమ్మెల్సీ

నవతెలంగాణ-తొర్రూరు

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీ ఏవీ రెడ్డి కోరారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మానుకోట జిల్లా శాఖ ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక వందేమాతరం ఫౌండేషన్ లో గురు వందన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. జంజిరాల నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తపస్ రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హనుమంతరావు ఆధ్వర్యంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్ అమలు చేయాలని కోరారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని కోరారు. పెండింగ్ డీఏలు, బకాయి లు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపికష్ణ, ఖమ్మం విభాగ కార్యవాహ చేపూరి రామచంద్రరావు, మానుకోట జిల్లా కార్యవాహ పింగిలి శ్రీనివాసు, పులి సరోత్తమ్ రెడ్డి ,వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షులు తక్కల్ల పల్లి రవీంద్ర, జిల్లా బాధ్యులు రాగి సోమ నరసయ్యచారి, నరహరి, బుచ్చయ్య, నవత, తదితరులు పాల్గొన్నారు.

డీఈఓగా వి రాజేశ్వర్ బాధ్యతల స్వీకరన



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ డీఈఓగా వి రాజేశ్వర్ బుధవారం డీఈఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయనను రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు మడిపెల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఏడీగా ఉండి హితోదికంగా ప్రోత్సాహాన్ని అందించి, సకాలంలో జిల్లా తెలుగు హిందీ ఉర్దూ అప్‌గ్రేడేషన్ కోసం కషి చేశారని, వారి సేవలు మరువ లేనివని, నూతనంగా డీఈఓగా బాధ్యతలు చేపట్టడం హర్షనీయమని అన్నారు. జిల్లా ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

జిల్లా వ్యవసాయశాఖ అధికారికి సన్మానం



నవతెలంగాణ- మరిపెడ

మహబూబాబాద్ జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయనిర్మలను ఫెర్టిలై జర్ అండ్ పెస్టిసైడ్ డీలర్లు బుధవారం మహబూబాద్ జిల్లా కార్యాలయం లోని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువతో ఘ నంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు వేబిశెట్టి సోమయ్య, మరిపెడ అధ్యక్షులు కాలం శ్రీని వాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఉప్పుల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి చల్ల హరీష్, కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డి, నాగరాజు, తదితరులు ఉన్నారు.

కవితను కలిసిన మానుకోట నాయకులు



నవతెలంగాణ-మహబూబాబాద్

ఢిల్లీ లిక్కర్ కేసులో సీబీఐ అరెస్టు చేయగా 165 రోజుల పాటు బీహార్ జైల్‌లో ఉండి విడుదల అయిన విషయం విధితమే. కాగా కల్వకుంట్ల కవితను మహబూబాబాద్ నాయకులు ఢిల్లీలో మంగళ వారం కలిశారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మానుకోట జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, తదితరులు ఉన్నారు.

కవితకు బెయిల్...బీఆర్ఎస్ సంబరాలు



నవతెలంగాణ-పెద్దవంగర

ఢిల్లీ మద్యం కేసులో అరెస్ట్ అయిన ఎమ్మెల్సీ కవిత మంగళవారం విడు దల అయ్యారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ మాట్లాడుతూ.. రాజ కీయ కక్ష సాధింపులో భాగంగానే కవితను అరెస్టు చేశారని విమర్శించారు. అక్రమ కేసులు పెట్టి, అరెస్టు చేసిన చివరికి న్యాయమే గెలిచిం దని వ్యాఖ్యానించారు. మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, సీనియర్ నాయకులు సమ్మయ్య, రఘు, భాస్కర్, రాజేందర్, పటేల్‌నాయక్, బీమా, యూత్ మండల అధ్యక్షుడు హరీష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
గురువారం ఆగస్టు 29, 2024 www.navatelangana.com

మంత్రి దామోదర రాజనర్సింహకు టీఎంఎస్ నాయకుల శుభాకాంక్షలు..

నవతెలంగాణ-పర్వతగిరి:



హైదరాబాదు మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి దామోదర రాజనర్సింహను బుధవారం తెలంగాణ అంబేద్కర్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మా నించి పుష్పగుచ్ఛము అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలమ కంటి దయాకర్, మేకల చేరాలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మానవ హక్కుల మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఖానాపురం

జాతీయ మానవ హక్కుల కమిటీ ఇంచార్జ్ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల కన్వీనర్ కోమాండ్ల శ్రీనివాస్, దుగ్గొండి మండల కన్వీనర్ కొమ్ముల దిలీప్‌లు సమావేశం ఏర్పాటు చేసి జాతీయ మానవ హక్కుల మండల కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. కమిటీ అధ్యక్షులుగా భూక్య భాను ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా కవాటి యాకేష్, ప్రచార కార్యదర్శిగా భూక్య అనిల్ రాథోడ్, సంయుక్త కార్యదర్శిగా ధరావత్ శ్రీనివాస్, అధికార ప్రతినిధిగా రాకేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామకపత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు తమ హక్కులు, విధుల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల మేరకు పనిచేయాలని నూతన మండల కమిటీ సూచించారు. అవినీతి, అక్రమాలకు తావులేని సమాజ స్థాపన కోసం కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో నర్సంపేట మండల కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఇబ్రహీం, చెన్నారావుపేట మండల అధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్‌రెడ్డికి రూఫ్ టాప్ సోలార్ కంపెనీ ఆఫ్ ది ఇయర్-2024 అవార్డు ప్రధానం

నవతెలంగాణ-నల్లబెల్లి



హైదరాబాదులోని ది పార్క్ హోటల్ లో జరిగిన ఈపీఎస్ ఏడవ బిజినెస్ మీట్ తెలంగాణ 2024 కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన పెద్ది గణేష్ రెడ్డి కి రూఫ్ టాప్ సోలార్ కంపెనీ ఆఫ్ ది ఇయర్ -2024 అవార్డును అందుకున్నారు. గణేష్ రెడ్డి శ్రీ బాలాజీ సోలార్ ఎనర్జీస్- 2013లో వరంగల్‌లో స్థాపించి అంచలంచెలుగా ఎదిగి ప్రస్తుతం మూడు బ్రాంచిలను నిర్వహిస్తూ దాదాపు 30 మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించారు. స్వగ్రామం నుండి పదిమంది వరకు ఉద్యోగ అవకాశాన్ని కల్పించి కుటుంబాలను ఆదుకుంటున్నాడు. సెంట్రల్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన పీఎం సూర్యగర్ కోటి కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకంలో తెలంగాణలో ప్రథమ స్థానంలో నిలిచిన ఏకైక కంపెనీ శ్రీ బాలాజీ సోలార్ ఎనర్జీస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ యొక్క ముఖ్య నిర్వహణ అధికారి సాగర్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

లోకోస్ ఈఎంటీలను వినియోగించుకోవాలి

సెర్ప్-డీఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య

నవతెలంగాణ-పర్వతగిరి

స్వయం సహాయక బృందాలలో జరిగే లావాదేవీలను మరింత పారదర్శకంగా నిర్వహించుటకు గాను ప్రభుత్వం లోకోస్ యాప్‌ను (లోకమంతా) దేశమంతటా ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని అందులో భాగంగానే తెలంగాణలో మొట్టమొదటిసారిగా ప్రయోగాత్మకంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, వేలేరు మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఆన్‌లైన్ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వర్ధన్నపేట సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య తెలిపారు. వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లిలో గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహిస్తున్న లోకోస్ ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వివో అధ్యక్ష కార్యదర్శులు, వివోఏలు ఎలక్ట్రానిక్ మాస్టర్ ట్రేనర్స్ (ఈఎంటిలు) కోరిన సమాచారం సంఘాల బ్యాంక్ పాస్ పుస్తకాలు, లేదా బ్యాంకు స్టేట్‌మెంట్, లావాదేవీల పుస్తకాలన్ని అందుబాటులో ఉంచి, వేగవంతంగా పూర్తి చేయుటకు సహకరించాలని కోరారు. ఈనెల 31 వరకు నిర్వహించే ఈప్రత్యేక కార్యక్రమాన్ని అన్ని గ్రామాల గ్రామైక్య సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఆన్‌లైన్ నమోదు కార్యక్రమంలో ఓరుగల్లు మహా సమైక్య ఈఎంటి (ఎలక్ట్రానిక్ మాస్టర్ ట్రేనర్స్) నరేంద్ర చారి, భాస్కర్, సదానందం, వివో అధ్యక్షులు దాడి భవాని, కట్ట రజిత, సంధ్య, వివో సహాయకురాలు మమత తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల అభివృద్ధికి కృషి చేస్తా..

మెపా మండల అధ్యక్షులుగా యాట రవికుమార్ ఎన్నిక

నవతెలంగాణ-ఖానాపురం

మండల మెపా అధ్యక్షులుగా యాట రవికుమార్ ముదిరాజ్‌ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్‌లు తెలిపారు. ఈసందర్భంగా వారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. జాతి అభివృద్ధికి, ఐక్యత కోసం ముదిరాజ్ యువత ముందుకు రావాలని కోరారు.రానున్న రోజుల్లో ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి పోరాడాలన్నారు. అనంతరం మండల మెపా అధ్యక్షులుగా యాట రవికుమార్ ముదిరాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శులు సింగారపు రామ కృష్ణ, దండు చిరంజీవి, నీరటి రాజు, నర్సంపేట డివిజన్ గౌరవ అధ్యక్షులు పిట్టల కుమార్, ఏలబోయిన రాజు, దండు తిరుపతి, రాకేష్, రమేష్, రాజమౌళి, మహర్షి, నర్సయ్య ముదిరాజ్, భయ్య భాస్కర్, లక్క ప్రవీణ్, గడ్డం శివ, మూలకల మహేందర్, ములకల మురళీ, అన్నబోయిన గణేష్ ముదిరాజ్ లతో పాటు కుల బంధువులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నారు..

ఆమరణ దీక్ష చేస్తున్న కుమార్ ఆరోగ్యం క్షీణిస్తుంది..

ఎన్నికల ముందు చెప్పిన మాటను నిలబెట్టుకోవాలి....

బీసీ రిజర్వేషన్ 42 శాతం పెంచాలి...

డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేందర్

నవతెలంగాణ-గీసుగొండ



రాజకీయ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయని మండి పడ్డారు, ఆమరణ దీక్షకు కూర్చున్న రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుమార్ గడ్కే ఆరోగ్యం క్షీణిస్తున్నదని, తనకి ఏమయినా జరిగితే ఉపేక్షించేది లేదని దేనికైనా సిద్ధమేనని డీబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల కేంద్రంలోని తన స్వగృహంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నిరహార దీక్షకు కూర్చున్న రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుమార్ గడ్కేకి మద్దతుగా డీబిఎఫ్, తెలంగాణ రైతు సంఘం, పిడి ఎస్ యూ, బీసీ బహుజన సంఘం, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ తరుపున మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేందర్, రైతు సంఘం రాష్ట్ర కో కన్వీనర్ సోమిడి శ్రీనివాస్‌లు మాట్లాడుతూఎ న్నికల ముందు కామారెడ్డిలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పెంచుతామని ఇంకా పెంచకుండా చోద్యం చూస్తుందని మండిపడ్డారు.వెంటనే 42 శాతం తో బీసీ ల రిజర్వేషన్ అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆమరణ నిరహార దీక్ష చేస్తుంటే ప్రభుత్వ పెద్దలు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం తగదని హితవు పలికారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ రామ్మూర్తి, బీసీ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్మపురి రామారావు, పిడిఎస్‌యూ నాయకులు గుంటుక నవ్య ముదిరాజ్, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్ ఐతం నగేష్ పటేల్, తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక నాయకులు నవరత్న ఆనంద్, దార సూరి, దేవేందర్ రెడ్డి, గోపనబోయిన రాజు, పైన్ల వెంకటయ్య, ఎండి అంకుష్‌వలి, డిబిఎఫ్ నాయకులు మోరి ఐలయ్య, పోలేపాక మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితునికి 20 ఏళ్ల జైలు శిక్ష

సంచలనాత్మకంగా కోర్టు తీర్పు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా రామన్నపేటలో 2019లో ఏడేళ్ల బాలికపై వరంగల్ జిల్లా పాపయ్యపేట చమన్ కు చెందిన రమరూపుల ప్రభు చరణ్ (20) అత్యాచారం చేశాడని వరంగల్ మట్టెవాడ పోలీస్ స్టేషన్‌లో కేసు నెంబర్35 2019, ఎస్సీ స్పెషల్ పిఓసిఎస్ వన్ నంబర్ 30/2020 U/sec366,AB IPC Sec5R/W6 కేసు నమోదు అయింది. వాదోపవాదాల అనంతరం నిందితుడు అత్యా చారం చేశాడని రుజువు కాగా ఎఫ్‌టి సిపి ఓసి ఎస్ఓ కోర్ట్ వరంగల్ జడ్జ్ మనిషా శ్రవణ్ ఉన్నం బుధవారం సంచలనాత్మకమైన తీర్పును ఇచ్చారు. నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష 20వేల రూపాయల జరిమానా విక్టిమ్ కు రూ.10 లక్షలకాంప్రహెన్షన్ ఇవ్వాలని జడ్జి తీర్పు ఇచ్చారు.

ఖిలావరంగల్ కోటలో.. గవర్నర్‌కు ఘన స్వాగతం..



నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఖిలా వరంగల్ పర్యటన లో భాగంగా బుధవారం ఖుష్ మహల్ వద్ద జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన తెలంగాణ సాంప్రదాయ నీత్యాలైన కోలాటం, బతుకమ్మ బోనాలు, డప్పుళ్ల ద్వారా గవర్నర్ కు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఖిలా వరంగల్ మధ్యకోటలో ప్రదర్శించిన పేరిణి శివతాండవం, శివలాస్యం, రాణి రుద్రమ, చిందు యక్షగానం సాంస్కృతిక విలువలు సంప్రదాయాలను ప్రతి బింబించే విధంగా ప్రదర్శించిన నృత్యాలు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర పంచా యతీరాజ్ శాఖామంత్రి ధనసరి అనసూయ, రాష్ట్ర బిసి సంక్షేమ, రావాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామి రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, సిపి అంబర్ కిషోర్ ఝా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, కార్పొ రేటర్లు భోగి సువర్ణ సురేష్, ఉమా దామోదర్ యాదవ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులకు ఆకట్టుకున్నాయి. కాకతీయ మ్యూజికల్ క్లబ్ ఆధ్వర్యంలో పూర్ణోదయా పాఠశాల విద్యార్థులు ప్రతాపరుద్ర, రాణి రుద్రమ, గణపతిదేవ, ప్రజాకవి కాళోజీ నారాయణరావు, తెలంగాణ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, చాకలి ఐలమ్మ విషధారణ వీక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ సందర్భంగా గవర్నర్ వారితో కలిసి పాదం కలిపి ఫోటోలు దిగారు.అనంతరం ఖిలా వరంగల్ లోని స్వయం భూఆలయంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ అర్చకులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు గవర్నర్‌కు స్వామి వారి శేష వస్త్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా గవర్నర్ తో పాటు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంక్షేమ శాఖామంత్రి ధనసరి అనసూయ (సీతక్క) వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

నకిలీ మందులు అమ్మిన వారిపై చర్యలు

ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్ దుకాణాల తనిఖీ..

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి



పర్వతగిరి మండలం లోని అన్నారం షరీఫ్ పరిధిలోని పెద్ద తండాలో రైతులు బయో మందులు ఉపయోగించడం తో దెబ్బతిన్న పంటలను బుధవారం వ్యవసాయ, పోలీస్ అధికారులు పరిశీలించారు. ఎర్రబారి, ఆకురాలిన పత్తి పంటలను క్షేత్రస్థాయిలో వారు పరిశీలించారు. ఈ క్రమం లో ఫర్టిలైజర్స్, ఫెస్ట్ సైడ్ దుకాణంలో తనిఖీ చేయగా తను అగ్రిటెక్ కంపెనీకి చెందిన 21 లీటర్ల బయో పురుగుల మందులు లభించగా వాటిని సీజ్ చేసి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తాత్కాలికంగా యాకూబ్ షా వలీ దుకాణం లైసెన్స్ ను రద్దు చేయడంతో పాటు తను అగ్రిటెక్ కంపెనీ తోపాటు దుకాణ యజమాని అనిల్ పై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి టి.ప్రశాంత్ కుమార్ చెప్పారు. టీ ఫ్లవర్, స్టార్ పురుగుల మందులకు విక్రయ అనుమతులు లేవని, అనుమతులు లేని బయో మందులు అమ్మకాలు చేస్తే లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి టి.ప్రశాంత్ కుమార్, స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్‌లు హెచ్చరించారు.

ఓటర్ల జాబితా కంప్యూటరీకరణ ప్రక్రియ పరిశీలన

పంచాయతీ కార్యదర్శులు, ఆపరేటర్లకు ఎంపీడీవో సూచనలు..

నవతెలంగాణ-ఖానాపురం



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఓటర్ల జాబితా కంప్యూటరీకరణ ప్రక్రియను బుధవారం ఎంపీడీవో ఈగల భారతి క్షేత్రస్థాయిలో పరిశీలించి పంచాయతీ కార్యదర్శులకు, కంప్యూటర్ ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు. గ్రామాల వారిగా ఎలక్షన్ కమిషన్ ద్వారా స్వీకరించబడిన ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అందుకు అనుగుణంగా మర్జింగ్ స్టేట్మెంట్ తయారు చేసి కార్యాలయానికి సమర్పించాలన్నారు. జాబితాలో ఉన్న ఓటర్లను తొలగించడం, అంతర్జాలంలో పొందుపరిచే క్రమంలో ఒక్క ఓటరును సైతం మిస్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాన్నారు. పూర్తిస్థాయిలో మర్జింగ్ స్టేట్‌మెంట్ తయారు చేసి పంచాయతీ కార్యదర్శి సంతకంతో, ఎంపీఓ, ఎంపీడీవో సంతకం చేసిన అనంతరం కంప్యూటర్ ఆపరేటర్ల సహకారంతో ఆన్‌లైన్‌లోవార్డుల వారీగా పొందుపరచి పూర్తి జాబితాను గ్రామాల వారిగా తీసుకోవాలని సూచించారు. మర్జింగ్ స్టేట్‌మెంట్ తయారు చేయు విధానంలో తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. ఉన్నతాధికారులు నిర్ణయించిన సమయంలోపల మర్జింగ్ స్టేట్‌మెంట్ తయారుచేసి కార్యాలయాలకు సమర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ అంబటి సునీల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు అబేదబేగం, వరుణ్, బాలు, హుస్సేన్, సురేష్ లతోపాటు కంప్యూటర్ ఆపరేటర్ గుణశ్రీలు పాల్గొన్నారు.

ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయాలి



ఎంపీడీఓ శంకర్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ శంకర్ నాయక్ సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ హౌస్ వారిగా, వార్డు వారిగా త్వరగా మ్యాపింగ్ పూర్తి చేయాలని, అన్ని గ్రామాల్లో ప్రతి రోజూ పారిశుధ్య పనులు చేపట్టాలని, డ్రైనేజీ కాలువలు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో మిగిలిన ప్లాంటేషన్స్ అన్ని కూడా త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. అనంతరం ఎంపీఓ పాక శ్రీనివాస్ మాట్లాడుతూ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని సూచించారు. ఈసమావేశంలో ఏపీఓ సుశీల్ కుమార్, ఈసి రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వికలాంగులకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ, ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు బిర్రు మహేందర్

నవతెలంగాణ-పర్వతగిరి



వికలాంగులకు రాజ్యాధికారం లో భాగస్వామ్యం కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ, ఎంఎస్ పీ రాష్ట్ర నాయకులు బిర్రు మహేందర్ కోరారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి 18వ వార్షికోత్సవం సందర్భంగా వర్ధన్నపేట మండలం లోని నల్లబెల్లి లో బుధవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి గ్రామ శాఖ అధ్యక్షులు దుగ్యాల భాస్కర్ రావు అధ్యక్షతన వికలాంగుల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మహేందర్ మాట్లాడుతూ రాజ్యాధికారం లో భాగస్వామ్యం కోసం ఏర్పాటు చేసిన వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉద్యమ జెండా17 సంవత్సరాలు పూర్తి చేసుకుని 18 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా యావత్ వికలాంగుల సమాజానికి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, సొసైటీ మాజీ డైరెక్టర్ దుగ్యాల వాసుదేవరావు, బిజెపి జిల్లా నాయకులు పోలుసాని రామచంద్ర రావు, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పోలిసాని దేవేందర్ రావు, ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గోలి సుధాకర్, బిర్రు గోపాల్, బిర్రు ప్రభాకర్, ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు బిర్రు రమేష్, బిర్రు దినేష్, బిర్రు మధు, విశ్వబ్రాహ్మణ జిల్లా నాయకులు మల్లెల భద్రయ్య, గౌడ సంఘం గ్రామ నాయకులు సప్ప జనార్దన్ గౌడ్, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల నాయకులు పసునూరి కృష్ణమూర్తి, పొన్నం కొమురయ్య, వీహెచ్‌పీఎస్ గ్రామ సీనియర్ నాయకులు దుగ్యాల రామారావు, ఎలబోయిన కేదారి, వికలాంగుల నాయకులు ఢిల్లీ యుగేందర్‌రావు, వీహెచ్‌పీఎస్ మహిళా జిల్లా నాయకురాలు బిర్రు హైమావతి, బిర్రు సుగుణ, ఆరెల్లి యశోద, సూదన బోయిన సుజాత తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని ఎంసీపీఐ(యూ) కార్యాలయంలో బుధవారం విద్యుత్ అమరవీరుల 24వ వర్ధంతి సభ ఎంసీపీఐ(యూ) మండల కార్యదర్శి ధామ సాంబయ్య అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పెద్దారపు రమేష్ హాజరై మాట్లాడారు. రైతు వ్యతిరేక ధరణి తెచ్చి కేంద్రంలో రైతు వ్యతిరేక నిర్ణయాలు బలపరిచిన కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు చిత్తుగా ఓడించారని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ ఉద్యమ గుణపాఠాలు తీసుకొని ప్రజా అనుకూలంగా పాలన చేయాలని, విద్యుత్ అమరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు ఎంసీపీఐ(యూ) కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనే కుమారస్వామి, సీనియర్ నాయకులు నాగల్లి కొమురయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుంబా బాపురావు, నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఎండి.రాజా సాహెబ్, నర్సంపేట కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, చెన్నారావుపేట కార్యదర్శి జన్ను రమేష్, జిల్లా నాయకులు కేశెట్టి సదానందం, నల్లబెల్లి మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, డివిజన్ నాయకులు బత్తిని కుమారస్వామి, గ్రామ పార్టీ బాధ్యులు వెంకటేశ్వర్లు, సామెల్, ఇతర మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఐ శ్రీనివాస్‌రావుకు నాయకుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కొమ్మూరి శ్రీనివాస్‌రావును బుధవారం వర్ధన్నపేట బిఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి, మాజీ ఎంపీపీ అన్నామనేని అప్పా రావు, మాజీ జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, మాజీ ఎంపీటీసీ సునావత్ వసంత్, జిల్లా నాయకులు తుమ్మల యాకయ్య, దేవస్థానం మాజీ చైర్మన్ ఎరుకొండ వేణుగోపాల్ రావు, మండల టిఆర్ఎస్ నాయకులు పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా వ్యవస్థను అన్ని జిల్లాలకు, పట్టణాలకు విస్తరింపజేయాలి

విజయవంతం అయితే సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలుస్తారు

త్వరలో 33 జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సీఎంకు సంఘీభావం

ఎన్‌హెచ్‌ఆర్‌సీ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య విజ్ఞప్తి

నవతెలంగాణ-ములుగు



చెరువులు, కుంటల పరిరక్షణే ధ్యేయంగా హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేయడం శుభ పరిణామమని, ఈ అంశంలో సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు, పూర్తి మద్దతు తెలుపుతున్నామని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య అన్నారు. ఆయన బుధవారం మాట్లాడుతూ ఈవ్యవస్థను జిల్లాలోని అన్ని పట్టణ కేంద్రాలకు విస్తరింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నగరాల అస్తవ్యస్త నిర్మాణంతో చెరువులు, నాళాలలో వెలసిన అక్రమ నిర్మాణాల వల్ల నగర పర్యావరణ వ్యవస్థను ధ్వంసం చేయడం ద్వారా వరదలు వంటి పెను విపత్తులకు కారణమవుతుందన్నారు. రాష్ట్రంలో చాలాచోట్ల చెరువులు, కుంటలు, నాళాలు అక్రమణలకు గురయ్యాయని, ఈఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలంటే హైడ్రా లాంటి స్వతంత్ర వ్యవస్థ రాష్ట్రంలోని అన్ని పట్టణాలకు విస్తరింపజేయాలన్నారు. చట్ట వ్యతిరేకంగా అనుమతులు ఇచ్చిన అధికారులను వాటి వెనుక ఉన్న రాజకీయ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా తాను మరణం అంచుల దాకా వెళ్లి వచ్చానని, దేవుడి దయతో బతికానన్నారు. చెరువులను కాపాడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న సంకల్పం చాలా గొప్పదని విజయవంతం అయితే చరిత్రలో నిలుస్తారన్నారు. వారి సంకల్పం పూర్తి కావాలని ఆకాంక్షించారు. జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ముఖ్యమంత్రికి మద్దతు తెలియజేస్తూ త్వరలో 33 జిల్లా కమిటీల సంఘీభావ తీర్మానాలు పంపిస్తామని చెప్పారు. రాజకీయ నాయకులు, అధికారులు, కార్పొరేట్ శక్తుల ఒత్తిళ్లకు లొంగవద్దని, తీసుకున్న సంకల్పాన్ని, నిర్ణయాన్ని పూర్తిగా విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు, అధికార యంత్రంగానికి విజ్ఞప్తి చేశారు.

ఇసుక క్వారీలపై చర్యలు తీసుకోవాలి

బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-మంగపేట:

ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న మండలంలోని చించుపల్లి ఇసుక క్వారీ నిర్వాహకులపై అధికారులు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇసుక లోడింగ్ కోసం వచ్చిన లారీలకు పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేయకుండా రోడ్డుపైనే నిలిపి తీవ్ర ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయకులైన గిరిజనులను ఆసరా చేసుకొని సొసైటీల ద్వారా జీరో ఇసుక దందాను నడిపిస్తూ కోట్లు కొల్లగొట్టుకుంటున్నారని మండిపడ్డారు. ఇసుక క్వారీలను నిర్వహిస్తున్న రైజింగ్ కాంట్రాక్టర్లు తమ సొంత టిప్పర్ల ద్వారా జీరో బిల్లులతో ఖమ్మం, వరంగల్ లాంటి సుదూర పట్టణాలకు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని ఆరోపించాడు. తీవ్ర ట్రాఫిక్ సమస్యను సృష్టించడమే కాక ప్రజలు ప్రమాదాల బారిన పడటానికి కారణమవుతున్న ఇసుక క్వారీల పైన సంబంధిత అధికారులు స్పందించి తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. లేని పక్షంలో మండల ప్రజలతో కలిసి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తామని లక్ష్మీనారాయణ హెచ్చరించాడు. ఈసమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కుర్బాన్ అలీ, ఎడ్లపల్లి నరసింహారావు, కర్రీ శ్యాంబాబు, చిన్నబాబు సిహెచ్.రాజేందల్, గోస్కుల లక్ష్మి, అఫ్జల్, కాడబోయిన నరేందర్, నూనె లింగయ్య, తుక్కని శ్రీనివాస్, ముసలయ్య, సిద్ధంశెట్టి లక్ష్మణరావు, గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన కారు..

ఒకరు మృతి

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ శివారులో బుధవారం ఉదయం వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారి పైద్విచక్రవాహనాన్ని అతి వేగంగా వస్తున్న ఓ కారు ఢీ కొట్టడం తో రామోజీ కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన నివాసి భూక్యా బిల్యా నాయక్ (58) తలకు బలమైన దెబ్బ తగలడంతో తీవ్ర రక్త స్రావం జరిగి అక్కడికక్కడే మరణించాడు. కాగా మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. వర్ధన్నపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ- నెక్కొండ

నెక్కొండ మండల కేంద్రానికి చెందిన చింతల జయంత్ కుమార్(22) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... తల్లిదండ్రులు మందలించడంతో మంగళవారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఉదయం చనిపోయినట్లు ఎస్సై చెప్పారు. తండ్రి తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

నవతెలంగాణ - గీసుగొండ

మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన మాదాసి స్వామి, మాధాసి రామదాసు, బోయ సుమన్‌లు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సామాజిక వేత్త, కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాల కిషోర్ రెడ్డి ఒక్కోక్క కుటుంబానికి రూ.5 వేలు చొప్పున మొత్తం రూ.15 వేలు మండల నాయకులు అల్లం మరెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కందికొండ రాజు, మాదాసి రాంబాబు, గాడుదుల బొంధాలు, మల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన ఉప్పరపల్లి విద్యార్థులు..

నవతెలంగాణ -చెన్నారావుపేట

వారధి ఫౌండేషన్, విద్యాశాఖ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా స్థాయి వ్యాసరచన, ఉపన్యాస పోటీలను బుధవారం శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఏ. సాత్విక, డి. అక్షితలు వరంగల్ జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. . తెలంగాణ రాష్ట్ర స్థాయిలో బహుమతి పొందిన వారికి ఒక్కో అంశంలో ప్రథమ బహుమతి రూ.36 వేలు, ద్వితీయ బహుమతి రూ.30 వేలు, తృతీయ బహుమతి రూ.27 వేలు అందిస్తారు. ఈ కార్యక్రమంలో శంభునిపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదాబాయి, జడ్జిలుగా నాగేశ్వరరావు, అనుపమ, రవికుమార్, సురేష్ బాబు, శ్రీనివాస్, తాటిపాముల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాప్య ఉచిత వైద్యశిబిరం.. మందుల పంపిణీ

నవతెలంగాణ - గీసుగొండ

మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నరేష్, డాక్టర్ సహజ, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
గురువారం | ఆగస్టు 29, 2024 | www.navatelangana.com

ఘనంగా వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-లింగాలఘణపురం

వికలాంగుల హక్కుల పోరాట సమితి 17వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆవిర్భావ కార్యక్రమానికి గ్రామ నాయకులు పోరెడ్డి భూపాల్ రెడ్డి అధ్యక్షత వహించ గా వీహెచ్‌పీఎస్ జిల్లా కన్వీనర్ గడ్డం సోమరాజు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. వికలాంగుల హక్కుల కోసం పోరాడింది, పింఛన్లను సాధించింది మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నడిచే వీహెచ్‌పీఎస్ సంఘమే అని నేడు ఆ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వికలాంగు లకు శుభాకాంక్షలు తెలియజేశారు. భూ ప్రపంచంలో లక్షలాదిమంది వికలాంగులను ఏకం చేసి వారిని ఒక పోరాట శక్తిగా మలిచి పాలకులను శాసించి అనేక ఫలాలు అందించిన చరిత్ర వీహెచ్‌పీఎస్‌ది, మందకృష్ణ మాదిగది అని అన్నారు. అందుకే కష్టన్న వికలాంగుల ఆత్మబంధువు. పింఛన్లు తీసు కునే ప్రతి వికలాంగుని ఇంటి వెలుగు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ, జిల్లా కార్యదర్శి గండి సురేష్‌మాదిగ, గండి విజయ్ మాదిగ, ప్యాట యాకయ్య మాదిగ,రాములు, సోమయ్య, రాం చందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ డీలర్లకు యూరియా సరఫరా చేయాలి

కలెక్టరేట్ ఎదుట ఫర్టిలైజర్ షాపు యజమానుల ఆందోళన

నవతెలంగాణ-జనగామ

ఫర్టిలైజర్ షాప్ ప్రైవేట్ డీలర్లకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట డీలర్లు ధర్నాఆందోళన నిర్వహించారు. రైతులకు ఎల్లకాలం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఫర్టిలైజర్ డీలర్లకు లింకు పద్ధతిలో యూరియాను ఇవ్వడం ను నిరసిస్తూ బుధవారం జిల్లా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ జనగామ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి ఆందోళ ననిరసన తెలుపుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి.గోపయ్య మాట్లాడుతూ మార్క్ ఫెడ్ వద్ద ఇప్పటికీ 6లక్షలటన్నులకు పైగా యూరియా పేరుకు పోయిందన్నారు. ప్రైవేటు డీలర్లకు రావలసిన యూరియాను సరఫరా చేయకపోవడం బాధాకరమన్నారు. రైతులకు విత్తనాలు, పురుగుల మందు, ఇతర ఎరువులను సరఫరా చేసి సేవలందించే ప్రైవేటు ఫర్టిలైజర్‌షాప్ డీలర్లకు యూరియాను సరఫరా చేయకపోవడం ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణిఅని ఆందోళన వ్యక్తంచేశారు. లింకు లేకుండా రిటైల్ పాయింట్లకు యూరియాను కంపెనీలు నేరుగా ఎఫ్ ఓ ఎల్ ఇవ్వాలని కోరారు. అలాగే పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ అసోసియేషన్ జనగామ కార్యదర్శి చిలువేరు సదానందం, కాసర్ల రవి, పి. సురేందర్, లక్ష్మారెడ్డి, మాదారపు సురేష్, భూపాల్ రా వు, జయప్రకాష్, రాజు, మధుసూదన్ రెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



'హైడ్రా'ను గ్రామస్థాయి నుండి అమలు చేయాలి



నవతెలంగాణ-పాలకుర్తి

కబ్జాలకు గురవుతున్న చెరువులను, కుంటలను రక్షించేందుకు హైడ్రా లాంటి వ్యవస్థను గ్రామస్థాయిలో తీసుకువచ్చి అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జీడి సోమయ్య అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశానికి రమేష్ రాజా పాల్గొని మాట్లాడుతూ చెరువులు, కుంటలు, సహజ వనరుల పరిరక్షణ కోసం హైడ్రా లాంటి వ్యవస్థను గ్రామస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రియల్‌ఎస్టేట్ పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, చెరువులకు, కుంటలకు శాటిలైట్ సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా కబ్జాలు పెరిగాయని, ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భూముల రక్షణ కోసం పార్టీ పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. భవిష్యత్తులోనూ పోరాటాలు తీవ్రతరం చేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి మల్లన్న, పోలాస సోమన్న, దుస్సా శివ ప్రసాద్, కొనకటి కళింగరాజు తదితరులు పాల్గొన్నారు.

మండల కార్యదర్శిగా కలింగరాజు

సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ మండల కార్యదర్శిగా మండలంలోని దర్దేపల్లి గ్రామ శివారు గూడోల్ల గూడెం గ్రామానికి చెందిన కొనకటి కళింగరాజును నియమించామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జి సాంబయ్య తెలిపారు.

కాంగ్రెస్ కార్యకర్తకు నేతల నివాళి

నవతెలంగాణ-కొడకండ్ల

కరుడుగట్టిన కాంగ్రెస్ వాది సీనియర్ కార్యకర్త దిడ్డి బిక్షం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్ అన్నారు. బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండదండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అబ్దుల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బత్తుల వెంకన్న మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్ నాయకులు కుమారస్వామి, సైదులు, గఫూర్, యాకన్న, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-పాలకుర్తి

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం బిజెపి మండల అధ్యక్షుడు దుంపల సంపత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మహేందర్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు , పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్, ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు లకవత్ రవి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పెంతల మహేందర్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మామిళ్ల వెంకన్న, బీజేవైఎం నాయకులు శేఖర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ యూత్ నాయకుడిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మాందారిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల యూత్ నాయకుడు కొమ్ముల విష్ణు వివాహ వేడుకకు బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై ఆశీర్వదించారు. శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మారేపల్లి రవీందర్ పాల్గొన్నారు.

గీతా కార్మికులందరికీ సేఫ్టీ మోకులు అందించాలి



నవతెలంగాణ-పాలకుర్తి

గీత కార్మికులందరికీ సేఫ్టీ మోకులు అందించాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్ కోరారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, తెలంగాణ బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ లను మోకు దెబ్బ రాష్ట్ర కన్వీనర్ మొలుగూరి యాకయ్య గౌడ్ తో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సన్మానించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరామని తెలిపారు. కల్లుగీత కార్మికుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడం అభినందనీయమన్నారు. గీతాకార్మికులందరికీ ద్విచక్ర వాహనాల తో పాటు వడ్డీ లేని రుణాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రాంతి గౌడ్, సలేంద్ర శ్రీనివాస్, జోగు నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భరతనాట్యంలో ఉత్తమ ప్రతిభ అభినందనీయం



నవతెలంగాణ-పాలకుర్తి

భరతనాట్యంలో ప్రతిభను కనబరిచి బహుమతులను సాధించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు గుగ్గిళ్ళ యాదలక్ష్మి, మూడవ తరగతి విద్యార్థిని పెండోట శ్రేష్టలను సిద్ధార్థ విద్యాలయం ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ అభినం దించారు. భరతనాట్యంలో ప్రతిభను కనబరిచిన కళాకారులను విద్యాలయం కరస్పాండెంట్ జక్కుల ఊర్మిళతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణ గిరి దేవాలయంలో కీర్తి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డులో పాల్గొని భరతనాట్యంలో ప్రతిభను కనబరిచి బహుమతులను సాగించడం సిద్ధార్థ విద్యాలయానికి గర్వకారణం అన్నారు. భరతనాట్యంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

బోనం... సంస్కృతికి ప్రాణం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బోనాల సంబరాలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. ఆనాది కాలం నుంచి గ్రామ దేవతలను పూజించే సంప్రదాయం నేటికీ సజీవంగా నిర్వహిస్తూ మన సంస్కృతిని కొనసాగిస్తున్నారు. వివిధ రకాల రుగ్మతల నుంచి తమను కాపాడాలని భక్తులు ప్రకృతి దేవతలకు మొక్కులు చెల్లిస్తున్నారు. శ్రావణమాసంలో పల్లె, పట్టణం, నగరం అనే తేడా లేకుండా ప్రతి ప్రాంతంలో బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. బుధవారం మండలంలో ఘనంగా బోనాల ఉత్సవాల సంబురాలు అంబరాన్నంటాయి.నూతన వస్త్రాలు ధరించి, కొత్తకుండలో బోనం చేసి, వనదేవతలకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల ఉత్సవాల్లో శివసత్తులు ప్రత్యేక అలంకరణ.

పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొన్నే గ్రామంలో కర్రె వజ్రమ్మ కొమురయ్య కుమార్తె అన్విక వివాహానికి కోడూరు శివకుమార్ గౌడ్ హాజరై వధూవరులను ఆశీర్వదించి వారికి పెళ్లి కానుకగా రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంబాల ఆగయ్య, పసుల సిద్దిరాములు, ఎంటె శ్రీనివాస్, కొండి ఉప్పల్ రెడ్డి, మల్ల కిష్టయ్య, గొంగిడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పిల్లలకు పలకల బహూకరణ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొత్తగట్టుసింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అదే గ్రామానికి చెందిన పెంబర్తి వినయ్ - స్వర్ణ దంపతుల కుమారుడు తోజు నాలుగవ పుట్టినరోజు వేడుకలను బుధవారం పిల్లల సమక్షంలో జరుపుకున్నారు. కేక్ కట్ చేసి, కేంద్రంలోని పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. పలకలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాజయ్యగేందర్, ఉపాధ్యాయులు రాణి, అంగన్వాడీ టీచర్లు మధుర, రేవతి, సరిత, పిల్లలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని చాగల్లు గ్రామానికి చెందిన బాస్కుల రాజమ్మ మరణించగా, బుధవారం కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు, పోగుల సారంగపాణి నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో నాయకులు చేపూరి ప్రభాకర్, సారయ్య, పొన్న రాజేష్, శ్రీనివాస్, బాస్కుల విక్రమ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



బషీర్‌బాగ్ అమరుల స్ఫూర్తితో హామీల అమలుకు పోరాడుదాం...

నవతెలంగాణ-మహబూబాబాద్

నాడు భారీగా పెంచిన కరెంటు చార్జీలను తగ్గించాలని జరిగిన పోరాటంలో అమరులైన వీరుల త్యాగాల స్ఫూర్తితో నేటి పాలకుల హామీల అమలుకై పోరాడాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్నలి అన్నారు. బుధవారం మహబూబాబాద్ లోని జిల్లా కోర్ట్ అంబేద్కర్ విగ్రహం వద్ద బషీర్బాగ్ అమరవీరుల చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 24 సంవత్సరాల క్రితం నాటి ప్రభుత్వం భారీగా పెంచిన కరెంటు చార్జీలకు భారాన్ని నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో మూడు నెలలు దశల వారి పోరాటాలు చేయటం జరిగిందన్నారు. నేటి పాలకులు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే మరోసారి ప్రజా ఆగ్రహానికి గురిగాక తప్పదని హెచ్చరించారు. సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు, ఉమ్మగాని సత్యం ఫైండ్ల యాకయ్య, బి నరసింహారావు, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు కందాల రంగయ్య తోపాటు గౌతం, రవిశంకర్ పాల్గొన్నారు.

బయ్యారం : మండలంలోని సీపీఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో 2000 ఆగస్టు 28న యువ కిశోరాలు అమరత్వం పొందిన యోధులకు బుధవారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడారు.

ఆర్థిక సంస్కరణలో భాగంగా నాడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ సంస్కరణలు చేసి తీవ్రమైన నష్టం కలిగించేలా చేశారని అన్నారు. ముఖ్యంగా రైతాంగాన్ని విద్యుత్ సంస్కరణలు పెనుముప్పుగా మారాయని కమ్యూనిస్టు విప్లవకారుల ఉమ్మడి ఐక్య కార్యాచరణ ద్వారా విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని అన్నారు. ఆందోళనకారులపై పోలీసులతో కాల్పులు జరిపించిన క్రమంలో వేలాది మంది గాయపడ్డారని, ఈ కాల్పులలో రామకష్ణ విష్ణువర్ధన్ బాలస్వాములు అమరత్వం పొందారని అన్నారు. నాటి చీకటి రోజులకు వ్యతిరేకంగా నేడు సిపిఐఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ ఆ అమరులకు నివాళులర్పించారని పేర్కొన్నారు. సిపిఐఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు జక్కుల యాకయ్య, గ్రామ నాయకులు గుర్రం పూర్ణ, జల్లి వెంకన్న, వంగ రవి, నారాయణ రెడ్డి, గండు గుటయ్య, గణేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



తొర్రూరు : బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని వామపక్ష పార్టీలు సిపిఐ, సీపీఐ(ఎం), సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పిలుపునిచ్చారు. తొర్రూర్ మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం వద్ద బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమ అమర వీరులకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమ బిక్షపతి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగయ్య మాట్లాడారు. 2000 లో విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా బషీర్‌బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో చనిపోయిన అమరవీరులు కామ్రేడ్ విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణల వల్ల ప్రజలపై భారం పడుతోందని అన్నారు. ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి పేద, మధ్యతరగతి ప్రజలపై బారాలు వేస్తే వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, మండల సహాయ కార్యదర్శి కిరణ్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు, సీపీఐ(ఎం) మండల నాయకులు కొత్త వెంకటరెడ్డి, దొమ్మటి సోమయ్య, తిమ్మిడి రవి, గణపురం లక్ష్మణ్, యాకూబ్ , ఉడుగుల వేణు, వెంకన్న, మల్లయ్య, సాంబయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆదర్శ వివాహం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఏఐటీయూసీ కొమురయ్య భవన్ లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆదర్శ వివాహం జరిపించారు. బుధవారం జిల్లా కేంద్రం కృష్ణ కాలనీకి చెందిన శృతి అనే సింగరేణి ఉద్యోగిని వివాహం మంచిర్యాలకు చెందిన సందీప్ చారి అనే అబ్బాయి తో ఏఐటీయూసీ యూనియన్ పెద్దలు ఘనంగా ఘనంగా వివాహం జరిపించారు. శృతి వివాహం తల్లిదండ్రులు పట్టించుకోకపోవడంతో వివాహ విషయాన్ని ఏఐటియుసి యూనియన్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వారు వెంటనే స్పందించి శృతి పనిచేస్తున్న కేటీకే ఎనిమిదవ గని కార్మికులు, ఏఐటియుసి యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగి చంద్రమౌళి లక్ష్మీ దంపతులు తల్లిదండ్రుల స్థానంలో ఉండి ఆదర్శ వివాహం జరిపించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎం రమేష్, మాతంగి రామ చందర్, విజేందర్ శంకర్, యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

బానోతు మంగ్యాకు నివాళులు

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని కారుకొండ శివారు చర్లపల్లి తండాకు చెందిన బానోతు మంగ్యా అనారోగ్యంతో ఇటీవల మతి చెందాడు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సభ్యుడిగా అనేక ఆటుపోట్లు, కష్టాలు ఎదురైన సమయంలో మంగ్యా పార్టీ వెనకాల దడంగా నిలబడ్డాడని పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య పేర్కొన్నారు. 2006 స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తల పై దాడులు, నిర్బంధం కొనసాగుతున్న కాలంలో పార్టీ తరపున ఉమ్మడి కంబాలపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యుడిగా పోటీ చేసి నెల రోజుల పాటు పంచాయతీలో నాయకులతో కలిసి విస్తతంగా ప్రచారం నిర్వహించి పార్టీ గెలుపుకు కృషి చేశాడని కొనియాడారు. వయోభారం, తీవ్ర అనారోగ్యం వెంటాడుతున్న చివరిదాకా పార్టీ వెనకాల నిలిచిన మంగ్యాకు పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీకష్ణ, పార్టీ మండల నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, కొదుమూరి నాగేశ్వరరావు, రవి తదితరులు నివాళులర్పించారు.

ఘనంగా వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-మహబూబాబాద్ డెస్క్

వీహెచ్‌పీఎస్ కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం మండల అధ్యక్షులు కొనగంటి వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విహెచ్పిఎస్ రాష్ట్ర కో కన్వీనర్ పోలేపాక శంకర్ పాల్గొని మాట్లాడుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భవించి 17 సంవత్సరాల ముగించుకొని 18 వ సంవత్సరంలో అడుగు పెడుతున్నదని అన్నారు. వికలాంగుల పెన్షన్ రూ.200 రూ.4016 సాధించుకున్న ఘనత వికలాంగుల హక్కుల పోరాట సమితిదేనని అన్నారు. ఇప్పటి వరకు వికలాంగుల సంక్షేమం కోసం, వారి హక్కుల సాధనలో తమ సంఘం ప్రత్యేకతను చాటుకుంటోందని అన్నారు. విహెచ్పిఎస్ మండల ఇన్‌చార్జి రాంపల్లి వెంకన్న, కేసముద్రం టౌన్ అధ్యక్షులు సామల వీరభద్రం, వీహెచ్‌పిఎస్ మండల నాయకులు ఎండి మీరా సార్ ఎండి మైబు విహెచ్పిఎస్ జిల్లా నాయకులు రూప్సింగ్ విహెచ్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

భూపాలపల్లి ఓఎస్‌డీగా బోనాల కిషన్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి ఓఎస్‌డిగా బోనాల కిషన్ బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. బోనాల కిషన్ 1995లో ఎస్సై గా ఉద్యోగ జీవితం ప్రారంభించారు. పరకాలలో ప్రాక్టికల్ ట్రైనింగ్ పూర్తి చేసి శాయంపేట పోలిసు స్టేషన్‌లో మొదటి పోస్టింగ్, తర్వాత భూపాలపల్లి, పరకాల, హసన్‌పర్తి వంటి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో పని చేశారు. 2006లో సీఐగా యాగ్జిలరీ పదోన్నతి పొంది, చిట్యాల, ములుగు, నర్సంపేట, స్టేషన్ ఘనపూర్, హన్మకొండలో విధులు నిర్వర్తించారు. 2019 లో డీఎస్పీగా పదోన్నతి పొంది, కాటారం, వరంగల్ నిజామాబాద్‌లలో పనిచేస్తూ ఆగస్టు 2024లో పదోన్నతి పొంది భూపాలపల్లి ఓఎస్‌డి అదనపు ఎస్పి ఆపరేషన్ గా బదిలీపై జిల్లాకు వచ్చారు. ఓఎస్‌డిగా అదనపు ఎస్పీ ఆపరేషన్ గా బాధ్యతలు స్వీకరించిన బోనాల కిషన్ కు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మూఢ విశ్వాసాలు తొలగించి ప్రజల్లో చైతన్యం తెస్తాం



జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడిగా రమేష్ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూరు

జనవిజ్ఞాన వేదిక తొర్రూరు మండల అధ్యక్షుడిగా తాళ్లపల్లి రమేష్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు చిర్ర యాకాంతం గౌడ్, జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్ తెలిపారు. బుధవారం పట్టణ కేంద్రంలోని వికాస్ ఉన్నత పాఠశాలలో రాయిపల్లి యాకయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా రాయిపెల్లి యాకయ్య, కొండం వసుంధర్, ప్రధాన కార్యదర్శిగా కోటగిరి కుమార్,కోశాధికారిగా ఎద్దు వెంకన్న, ముఖ్య సలహాదారులుగా తండ ప్రభాకర్, చంద్రమౌళి, బ్రహ్మానంద రెడ్డి,పూర్ణచందర్ ఉపాధ్యక్షులుగా పెరుమాళ్ళ రమేష్, కొండం జనార్ధన్, అనుమాండ్ల జ్యోతి, యాకాంబరం, సంయుక్త కార్యదర్శిగా చిరగాని రమేష్, గొడిశాల నగేష్, చీకటి అశోక్,రాము,చెకుముకి కన్వీనర్ గా పులి ముత్తిలింగం సమతా, కన్వీనర్‌గా రేణుక,పర్యావరణ కన్వీనర్‌గా ప్రేమలత, ఆరోగ్య కన్వీనర్‌గా అనుపమ,లీగల్ సెల్ కన్వీనర్‌గా శ్రీధర్ ఒడ్డి, సోషల్ మీడియా కన్వీనర్‌గా గుర్రం వెంకన్న ఎన్నికయ్యారు.

అనంతరం నూతన అధ్యక్షు లు తాళ్లపల్లి రమేష్‌గౌడ్ మాట్లాడుతూ సమాజాన్ని పట్టిపీడిస్తున్న మూఢవిశ్వాసాలను తొలగించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి అవగాహన కల్పించడమే జేవీపవీ లక్ష్యం అన్నారు. సామాన్య ప్రజానీకంలో శాస్త్రీయ ఆలోచనా దృక్పథం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యం, సహజ వనరుల నిత్యావశ్యకత పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.రాబోయే రెండేండ్లలో విస్తతమైన కార్యక్రమాలు చేపట్టి ముందుకు వెళ్తామన్నారు.

జన విజ్ఞాన వేదికతో సైన్స్ స్వావలంబన : మండల అధ్యక్షుడు కొక్కుల శ్రీధర్

నవతెలంగాణ-పెద్దవంగర



సమాజంలో శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించడం తో పాటుగా, సైన్స్ స్వావలంబన కోసం జన విజ్ఞాన వేదిక నిరంతరం కషి చేస్తుందని ఆ సంఘం పెద్దవంగర మండల నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొక్కుల శ్రీధర్ అన్నారు. మండల నూతన కమిటీని ఇస్రో సైంటిస్ట్ వంశీకష్ణ, జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్, చిర్ర యాకాంతం గౌడ్ సమక్షం లో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల మౌలిక స్వరూప స్వభావాలను గుర్తిస్తూ శాస్త్రీయ ప్రాతిపదికతన విశ్లేషిస్తూ అవగాహన కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని చెప్పారు. కాగా మండల ప్రధాన కార్యదర్శిగా కవిరాజ్ కుమార్, కోశాధికారిగా మహ్మద్ యాకుబ్, ఉపాధ్యక్షులుగా యుగేందర్, రమేష్ కుమార్, వల్లపు సంధ్యా రాణి, సంయుక్త కార్యదర్శిగా బొమ్మెర ఎల్లా గౌడ్, గాంధారి సింహాద్రి, చెకుముకి కన్వీనర్ గా బోగా సురేంద్ర కుమార్, సమతా కన్వీనర్‌గా స్రవంతి ఎన్నికయ్యారు.

బుడగజంగాల సమస్యలు పరిష్కరించాలి

ముల్కనూరు గ్రామంలో సీపీఐ(ఎం) భారీ ప్రదర్శన

నవతెలంగాణ-గార్ల

మండలంలోని ముల్కనూరు పంచాయతీ పరిధి బుడగ జంగాలకాలనీ సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ముల్కనూరు, జంగాల పల్లి కాలనీలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామం మధ్యలో డంపింగ్ యార్డ్ ఉండడంతో దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామంలో స్మశాన వాటిక నిర్మాణం చేపట్టినప్పటికీ శవాలను కాల్చడానికి మాత్రమే అవకాశం ఉందని, శవాలను పూడ్చేందుకు అవకాశం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గ్రామంలో ఫాగింగ్ చేపట్టకపోవడంతో దోమలు వృద్ధిచెంది సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. సీసీ రోడ్లు నిర్మించాలని, డ్రెయినేజీ లలో పూడికతీత పనులు చేపట్టి, శానిటేషన్ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి రామకష్ణకు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు విపి వెంకటేశ్వర్లు, సాయిరాం, మారయ్య, కోటమ్మ, కేటీఆర్, సమ్మయ్య, వీరన్న, రాములు, రాంబాబు, కొండయ్య, వెంకటేష్, రవీందర్, సిహెచ్ కొండయ్య తదితరులు ఉన్నారు.



మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-గార్ల

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన మండల కేంద్రంలోని జీవంచిపల్లికి చెందిన న్యాయవాది జంజాల యాదగిరి కుటుంబానికి బాల్య మిత్రులు బుధవారం ఆర్థిక సహాయం చేశారు. న్యాయ వాది వృత్తిలో ఉన్నప్పటికీ ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ మృతిచెందగా, మృతుడి కుటుంబానికి అండగా నిలవాలే సదుద్దేశంతో బాల్య మిత్రులు తమ వంతు సహాయంగా రూ.35వేలు అందించారు. సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, షేక్ బుడాన్, మాచర్ల సుందర్ కుమార్, శ్రీనివాస్, యం. శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్,జి రాము, గుగులోతు భద్రు నాయక్, లక్ష్మారెడ్డి, ఉప్పలయ్య, ఎ వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి ఫర్టిలైజర్ అధ్యక్షుడి సన్మానం

నవతెలంగాణ-మహబాద్ డెస్క్

కేసముద్రం ఎస్ఐ మురళీధర్‌ను కే-సముద్రం మండల కేంద్రంలోని సీడ్స్, ఫర్టలైజర్, ఫెస్టిసైడ్స్ మండల అసోసియేషన్ అధ్యక్షులు ఓలం రమేష్ సన్మానించారు. సీడ్స్, ఫెర్టిలైజర్ ఫీల్డ్ స్టాప్ అధ్యక్షులు గండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భూక్య రమేష్, బోడ యాకన్న ,బైరబోయిన అశోక్, శ్రీ కాంత్, నరేష్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇజీఎస్ ఉద్యోగుల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మహబాద్ డెస్క్

కేసముద్రం మండలం అర్పణ పల్లి గ్రామ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కల్వగురి రవి (42) గుండెపోటుతో ఆగస్టు 7న మరణించారు. నిరుపేద కుటుంబానికి చెందిన రవి కుటుంబానికి జిల్లాలోని ఉపాధి హామీ ఉద్యోగులు ఏపీవోలు, ఈసీలు, టిఏ లు, సివోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి రూ.33600 రవి భార్య యాకాంత, కుమారుడు అరవింద్ కు అందజేయడం జరిగింది. కేసముద్రం ఏపీవో ప్రదీప్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ రాష్ట్ర జేసీ నాయకులు మంచాల కుమార్ , ఫీల్డ్ అసిస్టెంట్లు నాన బాల రమేష్, దొండ శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

12 మంది బైండోవర్

నవతెలంగాణ-గార్ల

ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో వివిధ కేసులలో నిందితులుగా ఉన్న పన్నెండు మంది వ్యక్తులను బుధవారం తహశీల్దార్ కె. రవీందర్ ఎదుట హాజరు పరిచారు. మరల ఇలాంటి నేరాలు చేయకుండా,సత్ప్రవర్తన కలిగి ఉండేందుకుక్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 110 క్రింద బైండోవర్ చేసినట్లు మహబూబాబాద్ స్టేషన్ ఎక్సైజ్ ఎస్ఐ రాయబారపు రవికుమార్ తెలిపారు. నిందితులు మరల నేరం చేస్తూ పట్టుబడిన యెడల తహసీల్దార్ విధించిన జరిమానా చెల్లించాల్సి ఉంటుందిని అన్నారు. లేదంటే ఇందుకు సమానమైన జైలు శిక్ష ఉంటుందని ఎస్ఐ రవికుమార్ తెలిపారు. బైండోవర్ అయిన వారిలో మాలు, అమాలి, సుక్కిమహేశ్, చిన్నాసాలి, నందు, క్రిష్ణ,వెంకన్న, రాంబాబు,శివాజి, శ్రీను తదితరులు ఉన్నారు.

నాయీబ్రాహ్మణులకు స్థానం కల్పించాలి

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయబోయే కాళేశ్వరం దేవస్థానం ట్రస్టు బోర్డు లో నాయి బ్రాహ్మణులకు స్థానం కల్పించాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం యూత్ నాయకులు దాగం గణేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు కాళేశ్వరం దేవస్థానం ట్రస్టు బోర్డులో నాయి బ్రాహ్మణులకు ధర్మకర్తలుగా అవకాశం ఇవ్వకుండా చిన్న చూపు చూసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం దేవస్థానం ట్రస్టు బోర్డులో నాయి బ్రాహ్మణులకు స్థానం కల్పించి, పెద్దపీట వేయాలని మంత్రి శ్రీ శ్రీధర్ బాబుని కోరారు.

హైడ్రా మండలాలకు విస్తరింపజేయాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ

నవతెలంగాణ-మహదేవపూర్

హైడ్రా ఒక హైదరాబాదులో కాకుండా మండల కేంద్రంలో కూడా విస్తరింపజేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలో హైడ్రాను విస్తరింపజేసి చెరువులు నాళాలు కబ్జా చేస్తున్న భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువుల కబ్జాలపై, రెరువు కాల్వల పై పిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు ప్రజావాణి లో సైతం ఫిర్యాదు చేసినా చూస్తూ ఊరుకున్నారే తప్ప చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ఉన్నత అధికారులు స్పందించి మండల కేంద్రాల్లో హైడ్రాను వినియోగించాలని కోరారు.

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తు వైద్య ఆరోగ్యశాఖ లో సీజనల్ వ్యాధులపై ఫిర్యాదుల కొరకు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పోతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ బుధవారం పరిశీలించారు. రిజిస్టర్‌ను పరిశీలించి జిల్లాలో పలు ప్రాంతాలలో నమోదైన కేసుల వివరాలు అనం తరం సిబ్బంది తీసుకునే చర్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదు యొక్క స్థితిని నమోదు చేసి సంబంధిత ప్రాంతాల సిబ్బందిని అప్రమత్తం చేసి నమోదైన ప్రాంతంలో సిబ్బంది వ్యాధుల నివా రణకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని పి.హెచ్.సి లలో అవసరమైన మెడిసిన్ ను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూ చించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి.మురళీధర్, ఉప వైద్యాధికారి డాక్టర్ ప్రమీల రావ్, ప్రోగ్రాం అధికారులు ఉన్నారు.



జిల్లా ఆస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టర్



పట్టణంలోని జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని సర్జికల్, జనరల్ మెడిసిన్, వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న పేషెంట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న ప్రతీ పేషెంట్ వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పేషెంట్ల కేసు షీట్ లను పరిశీలించి వారికి అందిస్తున్న వైద్యాన్ని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమంగా ఉండాలని అన్నారు. పేషెంట్లకు ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని సూచించారు. ఆసుపత్రిలోని వార్డులలో ఉన్న మందులను పరిశీలించారు. ఆసుపత్రులలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ డయాగ్నస్టిక్ ను పరిశీలించి ప్రతిరోజు ఎన్ని టెస్టులు టిహబ్‌కు వస్తున్నాయని, ఎక్కువగా ఎక్కడినుండి శాంపిల్స్ వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్, డ్యూటీ డాక్టర్లు, సిబ్బంది ఉన్నారు.

మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఇందిరా మహిళా శక్తి పథకాన్ని వినియోగించుకొని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్‌డిఎ, సెర్ప్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పోతో కలిసి కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ఇందిరా మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా అమలు చేయాలని సూచించారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొందన్నారు. మహిళలు వ్యాపారం ప్రారంభించే ముందు తమ వద్ద ఉత్పత్తి అయ్యే వస్తువుల మార్కెటింగ్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యాపార రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. డిమాండ్ ప్రతిపాదికన ఏర్పాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. జిల్లాలో వివిధ మండలాలలో ఏర్పాటు చేసే మహిళా క్యాంటీన్ లను ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. ఏర్పాట్లు పూర్తి చేసిన మహిళా క్యాంటీన్ లను ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం 13 యూనిట్లను స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు డిఆర్‌డిఏ జయశ్రీ, డిపిఎంలు నళిని, శ్రీనివాస్, రాజు మెప్మా అధికారి విజయ, ఈడియం ప్రశాంత్ పాల్గొన్నారు.

జోరుగా ఇసుక దందా ..

నవతెలంగాణ-చిట్యాల

ఎలాంటి అనుమతు పత్రాలు లేకుండా సమయపాలన పాటించకుండా జోరుగా అక్రమ ఇసుక రవాణా సాగుతున్న పోలీస్ రెవిన్యూ మైనింగ్ అధికారులు, పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని కాల్వపల్లి మానేరు వాగు ప్రాంతం నుండి అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా సాగుతున్న ఏ అధికారి పట్టుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. విషయమై సంబంధిత మండల పోలీస్ రెవెన్యూ మైనింగ్ అధికారులకు తెలిపినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. రోజుకు సుమారు వంద నుంచి 200 ట్రాక్టర్ల ఇసుక అక్రమంగా తరలిస్తున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇసుకను గృహ అవసరాల కోసం అందించాలే కానీ ఇతర ప్రాంతాలకు తీసుకు వెళ్ళొద్దని అనేక సందర్భాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధికారులను ఆదేశించినరా ఫలితం లేకుండా పోతోంది. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడ్డా వారిపై కేసులు నమోదు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించినప్పటికీ అధికారులు ఎవరు అడ్డుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణాన్ని అడ్డుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు. విషయమై సంబంధిత తహసీల్దార్‌ను వివరణ కోరగా తాము ఎవరికీ ఇసుక పర్మిషన్లు ఇవ్వలేదని పేర్కొనడం గమనార్హం.

